




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 225 | ది. 13-11-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 225 | Date : 13-11-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు

- వచ్చే ఉగాది రోజున 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం
- ఇల్లు లేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి
- ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ. 50 వేలు
- గత పాలకులు ఇళ్లను రద్దు చేశారు... బిల్లులు పెండింగ్ పెట్టారు
- కులాన్ని, మతాన్ని, ప్రాంతాన్ని కాదు... మంచిని చూడండి
- అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు... వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం

**దేవగుడిపల్లిలో లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి**






**రాయచోటి,నవంబర్ 12 (వార్తాప్రభ) :** 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్ గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళ్ళు నిర్మించుకునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంగళవారం నాడు కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించాం. ఆ మరుసటి రోజే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉంది. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఇల్లంటే కేవలం నాలుగు గోడలు కాదు... ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భరోసా. 1984లో ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడంతో అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశాం. పీఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు మొత్తం కలిపి 3,00,192 ఇళ్లు నిర్మించాం."అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చేసింది..** '2014-2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను చిదిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా... 2.73 లక్షల మంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన రూ.900 కోట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గృహ నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యం కాని చోట్ల పేదలకు స్థలాలు ఇచ్చారు... ఇళ్లు నిర్మించకుండా వదిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును చేసే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ కోట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం. పేదలకు న్యాయం చేయడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే డబ్బే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. దీనికి అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున ఇస్తున్నాం. ఇకపై ముస్లింలకు కూడా రూ. 50 వేలు అదనంగా అందజేస్తాం. దాదాపు 6 లక్షల మంది ఇళ్లు కట్టుకునే స్థోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు మేం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షల మంది బీసీలకు, 1.57 ఎస్సీలకు, 46 వేల మంది ఎస్టీలకు, 22 వేల మంది గిరిజనులకు మేలు జరుగుతుంది. ఈ అదనపు సాయం వల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల ఖర్చవుతుంది. ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు... తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం."అని ముఖ్యమంత్రి తెలిపారు.

**అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం..** "సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలి. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం. రూ. 50 వేల కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటిపైనే కరెంటు తయారు చేసుకునేలా సోలార్ ఏర్పాట్లు చేస్తాం.

# భాగస్వామ్య సదస్సుకు సన్నద్ధమైన విశాఖ

- ఈనెల 14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం - సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణ
- దేశ, విదేశాల నుంచి హాజరు కానున్న వివిధ సంస్థల ప్రతినిధులు
- పెట్టుబడిదారులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- సదస్సు వేదికగా సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు
- ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు
- రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు
- ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల ఎల్లుండి ప్రారంభం కానున్న సదస్సు



**అమరావతి, నవంబర్ 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII) సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025' కోసం విశాఖ సన్నద్ధం అయ్యింది. సదస్సును విజయవంతంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తునారు. అందుకు తగినట్టుగా అధికార యంత్రాగాన్ని సన్నద్ధం చేశారు. 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పు తీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్ట్‌నర్స్ ఇన్ ప్రోగ్రెస్ %-% ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్-2047' థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

# రూ.200 కోట్లతో మైనారిటీల ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల పునరుద్ధరణ

- మైనారిటీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తాం
- మౌలానా అబుల్ కలామ్ అజాద్ స్ఫూర్తితో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానం






**విజయవాడ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** మైనారిటీ సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మైనారిటీలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. భారతరత్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'దేశభక్తికి చిరునామా మౌలానా అబుల్ కలామ్ అజాద్. ఆయన దేశంలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికారు. దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. 1951లో మొదటిగా ఐఐటీ స్థాపించారు. అజాద్ స్ఫూర్తితో విద్యారంగంలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూ వర్సిటీ పెట్టాం. రాష్ట్ర విభజన తర్వాత కర్నూలులో ఏర్పాటు చేశాం. ఒకప్పుడు మైనారిటీ సోదరులు మక్కాకు వెళ్లేందుకు బెంగుళూరు, ముంబయి వెళ్లేవారు. హైదరాబాద్ లో అసెంబ్లీకి ఎదురుగా హజ్ హౌస్ కట్టి అక్కడి నుంచి విమానంలో మక్కా పంపాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ ఏర్పాటు ఘనత టీడీపీదే. ఆనాడు దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి తీసుకున్న చర్యలతో చాలా మంది ముస్లింలు లబ్ధి పొందారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సంక్షేమంలో మైనారిటీలకు ప్రాధాన్యత..** 2025-26 బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి రూ.రూ.5,434 కోట్లు కేటాయించాం. ఎన్నికల్లో హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మైనారిటీలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తున్నాం. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చాం. 175 మందిని %ఱుజ% ద్వారా ఉర్దూ ఉపాధ్యాయులుగా నియమించాం. పీఎం వికాస్ పథకం కింద రూ.11 కోట్లతో 1,500 మందికి నైపుణ్య శిక్షణ ప్రారంభించాం. రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి మైనారిటీ ఆడపిల్లలకు ఇంటర్ వరకూ ఉచితంగా చదివిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రికుల కోసం ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన వెయ్యికి పైగా మసీదులు, చర్చి, షాదీఖానాలు, కమ్యూనిటీ హాళ్లనిర్మాణం, పునరుద్ధరణకు రూ.200 కోట్లు మంజూరు చేస్తాం. వక్ఫ్ ఆస్తులను రక్షిస్తున్నాం. అర్హత కలిగిన ఇమామ్ లందరినీ ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తాం. నూర్ బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ఖర్చు చేస్తాం' అని సీఎం తెలిపారు.

# నిర్దేశిత సమయానికి జల్ జీవన్ లక్ష్యాలు పూర్తి చేయాలి

## -జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై సమీక్షలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు



**విజయవాడ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. కలెక్టర్ల నేతృత్వంలో గ్రామీణ నీటి సరఫరా శాఖతోపాటు పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, అటవీ శాఖలను సమన్వయం చేసుకునే విధంగా ఈ పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేసుకొనే ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్ళాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి సూచించారు. ప్రతి రోజు పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించడం, పనులకు ఏమైనా అడ్డంకులు ఉంటే జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకునేలా ఈ పర్యవేక్షణ బృందాలు పని చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగు నీరు అందించాలన్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలల సాకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారులంతా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. నిర్దేశిత గడువు లోపు పనులు పూర్తి చేసి స్వచ్ఛమైన, శుద్ధ జలాలు ప్రజలకు అందించేందుకు కంకణబద్ధులై పని చేయాలన్నారు. అదే సమయంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఐదు జిల్లాల్లో చేపట్టిన ప్రాజెక్టులకు అవసరం అయిన నిధుల సమీకరణ, పనులు వేగవంతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పల్లె పల్లెకు శుద్ధ జలాలు అందించాలన్న కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. జల్ జీవన్ మిషన్ పరిధిలో ఇప్పటికే 5 జిల్లాల్లో ఇంటింటికీ తాగునీరు అందించే లక్ష్యంతో మెగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. ప్రకాశం జిల్లా, మార్కాపురంలో ఈ బృహత్తర పథకాన్ని స్వయంగా ప్రారంభించాం. రూ.1,290 కోట్లతో మొదలు పెట్టిన ప్రాజెక్టు పూర్తి అయితే ప్రకాశం పశ్చిమ ప్రాంతంలో 21 లక్షల మందికి పైగా తాగు నీరు అందించవచ్చు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతంగా పేరున్న ప్రకాశం పశ్చిమ భాగానికి ఈ ప్రాజెక్టు సంజీవని వంటిది.

**ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ పనుల పురోగతి..** జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిలో ఉభయ గోదావరి జిల్లాలు ముందంజలో ఉన్నట్టు అధికారులు తెలిపిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని 10 నియోజకవర్గాల్లో 15.21 లక్షల మందికి తాగు నీరు అందించాలన్న లక్ష్యంతో పనులు మొదలుపెట్టాం. రూ. 1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనుల్లో భాగంగా ఇప్పటికే రెండు నీటి ట్రీట్మెంట్ ప్లాంటులు, 36 నీటి సంపులు, 24 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం లో ఉన్నాయి. లక్ష 50 వేలకుపైగా ఇళ్లకు కుళాయిల కనెక్షన్లు ఇస్తాం. పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో కూడా పనులు సంతృప్తికరంగానే ముందుకు సాగుతున్నట్టు తెలుస్తోంది. మిగిలిన జిల్లాల్లో కొంత వేగం పుంజుకోవాల్సి ఉంది.

**పనుల పురోగతికి శాఖల సమన్వయం ముఖ్యం..** అయితే ఈ ఐదు జిల్లాల పరిధిలో పలు చోట్ల సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణం కోసం భూములు అప్పగించాల్సి ఉన్న విషయాన్ని అధికారులు మా దృష్టికి తీసుకువచ్చారు. పశ్చిమ గోదావరి, చిత్తూరు జిల్లాల్లో రోడ్ల వెంట పైప్ లైన్లు వేసేందుకు రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉంది. కొన్ని చోట్ల ప్రైయివేటు భూములు సేకరించాల్సి ఉంది. ప్రకాశం జిల్లా పరిధిలో అటవీ శాఖ అనుమతులు కూడా పొందాల్సి ఉందని అధికారులు చెప్పారు. జల్ జీవన్ మిషన్ పనులకు మన ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుంది. చిన్న చిన్న సమస్యల కారణంగా పనులకు ఆటంకాలు ఉంటే సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా కలెక్టర్లు వాటిని తొలగించే దిశగా ప్రయత్నాలు చేయాలి. జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేసుకోవాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, అటవీశాఖ, రెవెన్యూ తదితర శాఖలకు నుంచి అధికారులు ఇందులో సభ్యులుగా ఎంపిక చేసుకోవాలి. జిల్లా కలెక్టర్లు ప్రతి వారం పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహించి పనులు వేగవంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకోవాలి. కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాని జటిలమైన సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. అదే సమయంలో పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదు. గత ప్రభుత్వం కుళాయిలు పెట్టి కనెక్షన్లు ఇవ్వడం మరిచింది. గత ప్రభుత్వం జల్ జవన్ మిషన్ పనులను పూర్తిగా అటకెక్కించింది. కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 27 వేల కోట్ల నిధులు కేటాయిస్తే, రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన వాటా కేటాయింపులు జరపలేదు.

# ఎపిలో టిల్మాన్ గ్లోబల్ రూ.15వేల కోట్ల పెట్టుబడులు

## -యుఎస్-ఇండియా పార్టనర్ షిప్ సమ్మిట్ లో ఒప్పందం



**న్యూఢిల్లీ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ గ్లోబల్ డిజిటల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సంస్థ టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ (టిజిహెచ్) ఆంధ్రప్రదేశ్ లో రూ.15వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. న్యూఢిల్లీలో జరిగిన యుఎస్ %-% ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్ లో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సమ్మిట్ కొనసాగుతుండగానే టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్ సంస్థ ఎపిలో రూ.15వేలకోట్లు పెట్టుబడి పెట్టనుందని సంధానకర్తగా వ్యవహరిస్తున్న ఎడోబ్ ఛైర్మన్ శంతను నారాయణ్ ప్రకటించారు. వెనువెంటనే డిజిహెచ్ ఛైర్మన్ ఛైర్మన్ అండ్ సిఇఓ సంజీవ్ అహూజా మంత్రి లోకేష్ సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలను ఎపి ప్రభుత్వ ప్రతినిధులతో పంచుకున్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం

- 2026, 2027 సంవత్సరాలకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ
- సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్

**విజయవాడ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పనిచేస్తున్న పాత్రికేయులకు రెండు సంవత్సరాల (2026, 2027) కాలపరిమితికి సమాచార, పౌర సంబంధాల శాఖ జారీ చేసే నూతన అక్రిడిటేషన్ లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 రెండు సంవత్సరాలకు జారీ చేసే అక్రిడిటేషన్స్ కు నిబంధనల మేరకు అర్హత కలిగిన పాత్రికేయుల దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా స్వీకరిస్తారన్నారు. గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ ఏడాది నవంబర్ 30 నాటికి ముగుస్తున్నందున నూతన అక్రిడిటేషన్స్ జారీ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. దరఖాస్తుల నమోదుకు ముందుగా మీడియా సంస్థల వివరాలు పోర్టల్ లో పొందుపరచవలసి ఉన్నందున సంబంధిత పత్రాల డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరిచి మరియు జిరాక్స్ కాపీలను సమాచార, పౌర సంబంధాల శాఖ, పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, రెండవ అంతస్థులోని విజయవాడ కార్యాలయంలో అందజేయాలన్నారు. అనంతరం పాత్రికేయులు నవంబర్ 14 వ తేదీ నుండి ఆన్ లైన్ వెబ్ సైట్ https://mediarelations.ap.gov.in లో సూచించిన విధంగా సంబంధిత పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఆ ప్రకటనలో తెలియజేశారు.

# కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు దక్కుతుంది

● యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్చార్జిల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** బుధవారం స్థానిక శాసనసభ్యురాలు కార్యాలయంలో జరిగిన క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు మరియు బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "పార్టీలో పదవి దక్కడం కూడా గౌరవప్రదమైన అంశం" అని పేర్కొన్నారు. "అది చిన్నదా, పెద్దదా అనే తేడా లేకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు తప్పకుండా దక్కుతుంది. మనబోతుల శ్రీరామ్ పార్టీ ప్రారంభ దశల నుండి నిబద్ధతతో, చెక్కుచెదరని విధంగా పనిచేస్తూ సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక కావడం ఎంతో గర్వకారణం. ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు" అని సౌమ్య తెలిపారు. అదేవిధంగా "కోట్లలో మనకూ ఒక పదవి దక్కడం గౌరవప్రదమైన విషయం" అని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులో నుండి బయటకు తీసుకువస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ఒక తాటిపై నడిపిస్తున్నారని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన వన్నె చేకూరుతోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి సేవలను ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు చేర్చాలని సూచించారు. "బూత్ కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు గ్రామ, మండల, పట్టణ స్థాయి నాయకులు పార్టీకి వెన్నెముకలు. ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పని చేస్తే పార్టీ బలోపేతం అవుతుంది, ప్రజా విశ్వాసం మరింత బలపడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొచ్చుల సుబ్రహ్మణ్యం బోసు, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, మండల/పట్టణతెదేపా నేతలు, గ్రామ/వార్డు నేతలు, కూటమి నేతలు, టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్తగా నియమితులైన బాధ్యులు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేయాలని సంకల్పించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ఒకే మాట ఒకే బాటగా ముందుకు వెళదాం

-ఎన్నారై వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట,నవంబర్ 12 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో భారీ మెజార్టీతో అన్ని గ్రామ పంచాయతీలను గెలిపించుకుందామని ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు స్నేహపూర్వక ఆత్మీయ సమావేశంలో అన్నారు. పుట్రేల టిడిపి నాయకుడు స్వగృహంలో జరిగే వివాహ వేడుకకు వెళుతూ మార్గమధ్యంలో ఆయన పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఆ సమయంలో ఆయన మాట్లాడుతూ రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో ఘన విజయం సాధించి ఏపీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు బహుమతిగా అందిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు కోటిరెడ్డి ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ పల్లెపాం రాంబాబు, కలగర టిడిపి సీనియర్ నాయకులు చెన్నారావు,యువ నాయకులు బాజీ,వంశీ, నారాయణ, సుధాకర్ మాధవరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# దివిసీమ ఉప్పెన స్మారక సభకు దత్తాత్రేయకు ఆహ్వానం



**అవనిగడ్డ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కలిశారు. బుధవారం హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి ఈ నెల 19వ తేదీ అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జరిగే 48వ దివిసీమ ఉప్పెన స్మారక సభకు ఆహ్వానించారు. ఉప్పెన ప్రభావిత గ్రామాలకు ఆనాడు దత్తాత్రేయ చేసిన సహాయం అపూర్వమన్నారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా సత్కరించారు.

# మాజీ ఎమ్మెల్యే స్వామి దాస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**తిరువూరు,నవంబర్ 12 (వార్తాప్రభ) :** తిరువూరులో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గుడి వద్ద నుండి భారీ ర్యాలీ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో కదం తొక్కారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వం తక్షణమే మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిలిపివేయాలని నినాదాలు మారుమోగాయి నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజా వ్యతిరేక విధానాన్ని మానుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మోంథా తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అయ్యప్పస్వామి గుడి వద్ద నుండి బైక్ ర్యాలీకి పిలుపునివ్వగా పోలీసులు ఆంక్షలు విధించారు. పార్టీ కార్యకర్తలు వందలాదిగా పాదయాత్రగా ఎంఆర్ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

# కాకతీయుల పాలనలో నిర్మించిన శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి దేవాలయం







**విస్సన్నపేట,నవంబర్ 12 (వార్తాప్రభ) :** 18వ శతాబ్దంలో చిట్ట అడివిగా ఉన్న ఇప్పటి అభివృద్ధి చెందుతున్న విస్సన్నపేట గ్రామపంచాయతీ ప్రాంతం ఆనాడు బ్రాహ్మణ యువకులు వందలాది మంది కావిడి జోలి కట్టుకొని కాశీ నుండి శివలింగాన్ని తీసుకువచ్చారని ఆనాడు వేద పండితుల నిర్ణయించిన బ్రహ్మ మహోత్సవంలో సన్నాయి తప్పెట్ల మధ్య అంగరంగ వైభవంగా వేలాదిమంది భక్తుల హర హర మహాదేవ శంభో శంకర ముక్తకంఠ భక్తుల పిలుపుల మధ్యలో వేదమంత్రాల తో శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరిగినట్లు పూర్వీకుల ద్వారా తెలుస్తోంది. ఏలూరు మోతే వారి సంస్థానం నుండి స్థానికంగా ప్రతిష్టించిన శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి శివలింగం తో పాటు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం ముగ్గురమ్మల మూలపుటమ్మ పార్వతి అమ్మ విగ్రహ ప్రతిష్ట జరిగిందని ఆనాటి నుండి ఈనాటి వరకు దశాబ్దాలకు నిత్య అభిషేకాలు పూజలు జరుగుతున్నాయని సర్వ త్రా వినిపిస్తుంది . తూర్పు ముఖద్వారం కలిగిన శివాలయాలు అరుదుగా ఉంటాయని ప్రతి సంవత్సరం భాద్రపద ఆశ్వీజ మాసాలలో రెండు పర్యాయాలు దినములు సూర్యకిరణాలు నేరుగా చంద్రశేఖరుని పాదాలు తాగుతాయని ఆ దృశ్యాలు చూసేందుకు భక్తులు బారులు తీరుతారని ఆలయ పూజారులు తెలియజేస్తున్నారు. నూజివీడు ధర్మప్పారావ్ జమిందార్ కుటుంబీకుల నాటి కాలంలో ఒంటెలు ఏనుగులు గుర్రాలపై వచ్చి స్వామివారిని దర్శించుకుని హోమాలు అభిషేకాలు పూజలు ఆ రోజులలోనే భారీ ఎత్తున చేసి గోదానం భూదానం బంగారు నాణేలు దానం చేసే వారని అప్పటిలో ఒక ఏనుగు కొండ పర్వ చెరువులో ఉన్న కలువ పువ్వులను తీసుకువచ్చేదని స్వామివారికి పూజ చేసేదని కొన్ని కథలు వినపడుతున్నాయి. నేటి తెలంగాణ రాష్ట్రంలోని కందుకూరు, భరణిపాడు, దిద్దుపూడి, వేంసూరు, వెంకటాపురం,మర్లపాడు గ్రామాలతో పాటు ప్రస్తుత ఏలూరు జిల్లాలోని చాట్రాయి, పోలవరం, చింతలపూడి, చిన్నంపేట, శివాపురం, పర్వతాపురం, చిత్తపూర్,తుమ్మ గూడెం తదితర గ్రామాల నుండి శివరాత్రి కార్తీక పున్నమి శుభ పర్వ దినాలలో ఒక్క రోజు ముందు ఎద్దుల బండ్ల సవారీలతో భక్తులు వచ్చి శివాలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జాగారాలు చేసే వారని కార్తీకమాసం తో పాటు మహాశివరాత్రి పర్వదినం పార్వతీ పరమేశ్వర స్వామి వారి కళ్యాణం సమయంలోను వేలాది మంది భక్తువులు వచ్చేవారని తిరణాల భారీగా జరిగేదని చెప్పుకుంటున్నారు. కార్తీక మాసంలో శైవ మరియు వైష్ణవ భక్తులు అత్యంత పవిత్రమైన మాసంగా శివకేశవులకు పూజలు చేయడం జరుగుతుందని ఈ పూజల వలన అదృష్టం మరియు శ్రేయస్సు లభిస్తుందని నమ్ముతారని భక్తులు కార్తీక మాసంలో శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి వారి వ్రతాన్ని ఉచిరిచెట్టు పూజలను నిర్వహిస్తారని మంచి జీవితం మంచి మోక్షాన్ని పొందేందుకు కార్తీక మాసంలో ప్రతి సోమవారం ఉపవాసాలను భక్తులు ఉండటం జరుగుతుందని వేద పండితులు తెలియజేస్తున్నారు. వస్త్ర దానం స్వర్ణదానం గోదానం వంటి దానాలు చేయటం వలన మంచి ఫలితాలు అందుతాయని పురాణాల ద్వారా తెలుస్తోంది. కార్తీక మాసంలో విష్ణు పవిత్ర నామాన్ని జపించడం ఆయనకు పూజ చేయడం వలన వైకుంఠవాసి దీవెనలు అందుతాయని రచ్చబండ్ల పై కూర్చునే సీనియర్ సిటిజనులు మాట్లాడుకుంటున్నారు . కార్తీక పౌర్ణమి రోజున కార్తీకమాసంలో కృతిక నక్షత్రం ఉదయించే నాడు హిందువులు కార్తీకదీపం వెలిగించడం జరుగుతుందని కార్తీక మాసంలో నదుల స్నానం చేయటం పవిత్రమైనదిగా పరిగణించడమే కాకుండా శాస్త్రీయ మరియు వైద్య ప్రయోజనాలు కూడా కలిగి ఉంటాయని శ్రావణ మరియు భాద్రపద మాసాలను మరియు పొంగిపొర్లుతున్న ఒడ్డులను కప్పి ఉంచే నదులు వర్షాకాలం నుండి మంచినీటిని అందిస్తాయని అందువలన ఆ నెలలో నదులలో స్నానం చేయడం నిషేధించబడిందని కానీ కార్తీకమాసం ప్రారంభంతో నది పూర్తిగా స్థిరపడుతుందని శరత్ ఋతువులో చంద్రుడు ముఖ్యమైన పాత్ర పోషిస్తాడని ఆశ్రయుజ మరియు కార్తీక మాసం రెండిటిని కవర్ చేస్తుందని ఈ సమయంలో నదులలో స్నానం చేసినప్పుడు పొందే చంద్రుడి నుండి శక్తిని గ్రహిస్తామని కాబట్టి కార్తీక మాసంలో కనీసం మూడుమునకలైన ప్రతి ఒక్కరు వేయాలని వంశపారపర్యంగా నానుడిగా వస్తుంది. నిరంతరం శివునికి జరిగే పూజలు భూ శుద్ధి ప్రాణమాయం సంకల్పం అభిషేకం, శోడశోపచారా పూజలు, మంత్ర పటనం, శ్రీ రుద్రం నమకం చమకం తాత్పర్య సహితం తదితరాలు నిర్వహించడం శైవ ఆలయాలలో ప్రతి చోట జరుగుతోంది. స్థానిక శివ క్షేత్రంలో బుధవారం ఉదయం స్వామివారి అభిషేక సేవతో పాటు ఉదయం ఏడు గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం 10 గంటలకు రుద్ర హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు ఆలయ చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్ధన రావు దంపతులు, ఆలయ అర్చక కుటుంబీకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ వందేళ్ల సభ

● జన, కులగణన చేపట్టాలని18న సీపీఐ ఆందోళనలు ● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మధు




**కాకినాడ, నవంబర్ 12 (వార్తాప్రభ) :** మోదీ అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మత వైశ్యమ్యాలు, ఆర్థిక అసమానతలు, కుల ఆధారిత రాజకీయాలు పెరిగిపోతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం తోకల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. అంతకుముందు పాత్రికేయుల సమావేశంలో మధు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో అణగారిన వర్గాల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా, మోడీ సర్కారు దాన్ని విస్మరించి కార్పొరేట్ వర్గాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆయన అన్నారు. మోదీ అధికారం లోకి వచ్చిన తర్వాత దేశాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా మత వైషమ్యాలను రెచ్చగొడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. మోడీ సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు, విజిలెన్స్ సంస్థలను పెట్టుకొని ప్రతిపక్షాలను భయపెట్టే విధానంలో కేంద్రం వ్యవహరిస్తోందని ఆరోపించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే చలో ఖమ్మం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విభజన హామీలను తుంగలో తొక్కి ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేసిందని వారు విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించకుండా రాజకీయ లాభాల కోసమే నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. బీజేపీ పాలనలో దేశంలో మత విద్వేషాలు పెరుగుతున్నాయని ముస్లిం మైనార్టీలతో పాటు దళితులపై అమాయక గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీఏ పాలన దోపిడి పాలనగా మారిందని వారు ఆరోపించారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా శత వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు మధు పిలుపునిచ్చారు. సీపీఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్లు మాట్లాడుతూ నరేంద్రమోడీ పాలనలో మతోన్మాదం, కులవివక్ష, హింస భయానక స్థాయికి చేరాయని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ శక్తులు దెబ్బతీస్తున్నాయన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలు దళిత, గిరిజనులపై నేరాలు పెరుగుతున్న ఆందోళనకర పరిస్థితిని స్పష్టంగా చూపుతున్నాయని తెలిపారు. గిరిజన హక్కులను హరించి, అడవులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్రలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, బీసీలకు స్థానిక సంస్థలలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నది సిపిఐ డిమాండ్ అని పేర్కొన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలను కాపాడేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "సామాజిక న్యాయం - సమానత్వం - ఆత్మగౌరవం కోసం జరిగే నవంబర్ 18 ఆందోళనలను రాష్ట్రవ్యాప్తంగా జయప్రదం చేయలని వారు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పు ఆదినారాయణ, ఏ భవాని, బొబ్బిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు..





**మచిలీపట్నం,నవంబర్ 12 (వార్తా ప్రభ) :** కొందరు డబ్బు సంపాదించ డమే ధ్యేయంగా పెట్టుకుని డబ్బు సంపాదించిన ఏ ఒక్కరికి కూడా సహా యం చేసి ఆదుకోరు. మరి కొందరు సంపాదించిన దాంట్లో కొంత పేదలకు పలు రకాలుగా సేవలందిస్తారు. తాము పుట్టినరోజున దానధర్మాలు చేయడమే కాకుండా పలువురికి ఉపయోగం కలిగించే కార్యక్రమాలు చేస్తూ అందరి అభినందనలను చూరగుంటారు. అటువంటి వారిలో దోమల చిన్నం నాయుడు కుటుంబం ఒకటి. ప్రతి సంవత్సరం తన పుట్టినరోజును పురస్కరించుకొని ఉన్న దాంట్లో సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు చిన్నం నాయుడు. బుధవారం తాను పుట్టిన 49వ సంవత్సరాన్ని పలువురు బంధువులు, స్నేహితుల మధ్య మచిలీపట్నం ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని తన స్వగృహంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి పలువు రేవకులు విచ్చేసి రక్తదానం చేశారు. మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి చెందిన డాక్టర్ల బృందం వచ్చి రక్తాన్ని సేకరించారు. పలువురు పేదలకు నిత్యవసరాలైన కందిపప్పు నూనె ప్యాకెట్ చింతపండు మినపప్పు పంచదార సబ్బులు తదితర వస్తువులను ఉచితంగా అందజేశారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర శిష్టికర్ణాల అధ్యక్షుడు అక్కుమంతి రాజా, మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ చౌదరి, దోమన చిన్నం నాయుడు, ఆయన భార్య నాగదేవి కుమారులు కుమార్తె మనీష్ మౌళి రక్షిత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నం నాయుడు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి తన పుట్టినరోజు ను పురస్కరించుకొని అన్నదానం నిత్యవసరాలు అందిస్తున్నామన్నారు రెండు సంవత్సరాల నుండి రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు చిన్నం నాయుడు అందిస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని పలువురు ముందుకొస్తే మరి కొందరికి ఆదర్శంగా నిలుస్తారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ






**గన్నవరం,నవంబర్ 12 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, గన్నవరం నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన లిమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా గన్నవరం నియోజకవర్గంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విజయవాడ రూరల్, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ గన్నవరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై, ఉత్సాహంగా నినాదాలతో గన్నవరం ఎమ్మార్వో కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఎమ్మార్వోకి లివినతిపత్రం అందజేశారు. ఎమ్మార్వో ఈ వినతిపత్రాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. అనంతరం ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ "ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా చేస్తున్నారని, ప్రతి ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ప్రజలకు సేవలందించే ప్రభుత్వ ఆసుపత్రి ఉంటుందని, ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు డాక్టర్ అవ్వడం దాదాపు అసాధ్యమవుతుందని" తెలిపారు.

# తిరువూరు భారీ ర్యాలీకి భారీగా తరలిన వైసిపి నేతలు



**విస్సన్నపేట,నవంబర్ 12 (వార్తాప్రభ) :** స్థానిక మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు సారధ్యంలో తిరువూరు వైసీపీ ర్యాలీకి వందలాది మంది వెళ్లారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయటానికి వ్యతిరేకిస్తూ వైసీపీ రథసారధి వైఎస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలతో తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాసు నిర్వహించే ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లడం జరిగింది.

# అండర్-14 రాష్ట్ర సెలక్షన్‌కు ఎంపికైన మంద మహిని సత్కరించిన ఎమ్మెల్యే



**నందిగామ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** బుధవారం, అండర్-14 రాష్ట్ర స్థాయి సెలక్షన్‌కు ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టులో ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగాలపాడు విద్యార్థి మంద మహి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మంద మహిని శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణం. మహి వంటి యువ క్రీడాకారులు భవిష్యత్తులో రాష్ట్రానికి పేరు తెచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి" అని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు డి. లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు జి. సరిత, వి. శ్రీనివాసరావు, ఎన్. శ్రీహరి, ఎస్ఎంసి చైర్మన్ షేక్ నాగుల్ మీర తదితరులు మహికి అభినందనలు తెలియజేస్తూ,మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ట్రైనీ ఐ.ఏ.ఎస్. అధికారులకు జిల్లా కలెక్టర్ జి లక్ష్మి షా సూచనలు..



**పెనుగంచిప్రోలు,నవంబర్ 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతల గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న ట్రైనీ ఐఏఎస్ అధికారుల శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీష పాల్గొని ట్రైనీ ఐ ఏ ఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శాంతి లక్ష్మి, ఎంపీడీవో జి శ్రీను, పంచాయతీరాజ్ ఏఈ పి సుందర్రామయ్య, ఎంఈఓ డి రవీందర్ మరియు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు...

## అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో పాల్గొనటం సంతోషంగా ఉంది - కార్పోరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 12 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని గౌతమినగర్ లో జి శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప,చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ జి రవీందర్ రావు,సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు,సత్యనారాయణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,యువ నాయకులు మిరియాల ప్రీతం,అయ్యప్ప స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో ఆక్రమణల తొలగింపు...





**గుడ్లవల్లేరు:నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు ఆదేశాల మేరకు బుధవారం ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పంచాయితి పారిశుధ్య కార్మికులు నిర్వహించారు. స్థానిక సంత బజారు, అంబేద్కర్ బొమ్మ విగ్రహం పక్కన ఎప్పటి నుంచో ఉన్న ఆక్రమణలను శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, కాంట్రాక్టర్ మురాల నరేష్ తమ సిబ్బందితో కలిసి తొలగింపజేశారు. అలాగే స్థానిక మెయిన్ రోడ్డు బస్టాండ్ సెంటర్‌లో కొందరు షాపు యజమానులు రోడ్డును ఆక్రమించి ఐరన్ బోర్డులు, కాంక్రీట్ ర్యాంపులు నిర్మించారు. ఆ ఆక్రమణలను కూడా ఎంపీడీవో ఎండీ ఇమ్రాన్ ఆదేశాల మేరకు తొలగించారు.

## శ్రీ వాసవీ క్షేత్రంలో ఆకాశ దీపం పూజా కార్యక్రమం



**పెడన నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు నిర్వహిస్తున్న ఆకాశదీపం పూజా కార్యక్రమం 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) మంజులత దంపతులచే కార్తీక మాసం ప్రారంభం నుండి ప్రతిరోజు గణపతి పూజ ఆకాశదీపం పూజా కార్యక్రమాన్ని శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన శ్రీ వాసవి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు ఓం నమశ్శివాయ లింగాష్టకం పారాయణలను అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొమ్మూరి శివన్నారాయణ ఆర్యవైశ్య సంఘం ఉత్సవ కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ సభ్యులు జల్లూరి వరుణ్ పెడన మండల వాసవి సేవా కన్వీనర్ పాదర్తి శ్రీనివాసరావు పెడన పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద అధ్యక్షురాలు మామిడి సావిత్రి ఆర్గనైజింగ్ కార్యదర్శి పొన్నూరు అపర్ణ కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యులు జల్లూరి శిరీష తమ్మన పుష్పవల్లి దేశ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపాలని నిరసన



**కంకిపాడు నవంబర్ 12( వార్త ప్రభ,ప్రతినిధి)** మండలంలోని ఉప్పులూరి గ్రామంలో సెల్ఫోన్ టవర్ నిర్మాణ పనులు ఆపు చేయాలని కోరుతూ గ్రామస్తులు నిర్మాణం పనులు చేపట్టిన చోట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రజలు నివసించే ప్రాంతంలో గృహాల మధ్య, రేడియేషన్ ఉత్పత్తి చేసే సెల్ఫోన్ టవర్ నిర్మించడం వలన వృద్ధులకు, బాలింతలకు, గర్భిణీలకు, చిన్న పిల్లలకు అనారోగ్యాలు వస్తున్నాయని ఇప్పుడు ఉన్న సెల్ఫోన్ టవర్ వలన సమస్యలు ఎదుర్కొంటున్నామని. అది కాకుండా మరొకటి నిర్మించడం వల్ల రేడియేషన్ ఎక్కువ అవుతుందని దీనివల్ల మరింత అనారోగ్యం పాలు అవుతావని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నిర్మాణ పనులు చేపడితే గ్రామ పెద్దలు మాట్లాడి సమస్యను పరిష్కరించారు, పరిష్కారమైందని అనుకునే లోపు సెల్ఫోన్ నిర్వహకులు కోర్ట్ ఆర్డర్ ద్వారా ఎవరికి చెప్పకుండా పోలీస్ బందోబస్తుతో నిర్మాణ పనులు చేపట్టడం ఏంటని ప్రశ్నిస్తూ ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అన్నే ధనయ్య, సర్పంచ్, టిడిపి నాయకులు సుమారు వందమంది స్థానికులతో కలిసి శాసనసభ్యులు బోడె ప్రసాద్ కి సమస్యను తెలియపరచడంతో సంబంధిత సెల్ ఫోన్ టవర్ నిర్వహకులను పిలిపించి సమస్య పరిష్కరించారు, స్థానికులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిఐఎస్ఎఫ్ ప్రభుత్వ, ప్రైవేట్ కీలక సంస్థల భద్రత!!

● రక్షణ కల్పించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది ● విపత్తు నిర్వహణ, రక్షణ కార్యకలాపాలు కొనసాగిస్తుంది ● ఎన్టీపిసి సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్






**పెద్దపల్లి/ ఎన్టీపిసి: నవంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)** సిఐఎస్ఎఫ్( సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ) ప్రభుత్వ, ప్రైవేట్ కీలక సంస్థల భద్రత అని ఎన్టీపిసి సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం జ్యోతి నిలయంలోని సిఐఎస్ఎఫ్ కార్యాలయంలో మీడియా ఇంటరాక్షన్ మీట్ ఏర్పాటుచేసి సంస్థ యొక్క విధి విధానాలను తెలిపారు. రక్షణ కల్పించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది అని అన్నారు. విధుల్లో ముఖ్యమైన పారిశ్రామిక యూనిట్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, ప్రభుత్వ మౌలిక సదుపాయాలు అలాగే జాతీయ ఆస్తులకు భద్రత కల్పించడం ప్రధానమైనవి అని అన్నారు. ఈ విధులు అణు వ్యవస్థాపనలు, అంతరిక్ష సంస్థలు, పవర్ ప్లాంట్లు, పార్లమెంటు భవనం వంటి కీలకమైన ప్రాంతాలను కూడా కలిగి ఉంటాయి అని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమాండెంట్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## "నేషనల్స్"లో అదరగొట్టిన ఒకినావా రెడ్ డ్రాగన్!!

● కరాటే కిక్కులకు 31 మెడల్స్ ● లక్ష్యం, శిక్షణ, సాధన విజయానికి మెట్లు
● సీనియర్ కరాటే మాస్టర్ కే.మొండయ్య




**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)** నేషనల్స్"లో అదరగొట్టినారు ఒకినావా రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్ విద్యార్థులు. ఈనెల 7, 8, 9వ తేదీలలో కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో మూడు రోజులు పాటు నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో ఆ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు అత్యద్భుత ప్రదర్శనను, ప్రతిభను చూపించి జాతీయస్థాయిలో 14 గోల్డ్ మెడల్, 8 సిల్వర్ మెడల్, 9 బ్రాంచ్ మెడల్ సాధించారని ఆ విషయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ 8వ డాన్ బ్లాక్ బెల్ట్ సీనియర్ కరాటే మాస్టర్ కే.మొండయ్య విజేతలకు అభినందనలు తెలిపారు. అనంతరం మాస్టర్ మీడియాతో మాట్లాడుతూ..... లక్ష్యం, శిక్షణ, సాధన విజయానికి మెట్లు అని తెలిపారు. ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలని, జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించాలన్నారు. మెడల్స్ సాధించిన సూరజ్, మోక్ష, ఫాతిమా, మోక్షిత్, విష్ణు, ప్రియ, సాయి, సాయినాథ్, రీత్య, ఆరాధ్య, నందన, సంజన, ప్రియా, వివాన్, అక్షిత , అన్విత్, అనన్య, గౌతమ్, జస్వంత్, చైతన్య, జయసూర్య, సర్వేశ్వర్, దీక్షిత్, సాత్విక్, ఆశ్రీత్, నిఖిల్, కార్తీక్, సిద్ధి, వినాయక్, సాయి, సృజన్, అచ్యుతానందన్, సౌరధి, ధన్య, జ్యోస్మితలను అభినందించారు.

## చెరువులను సంరక్షించి, ప్రజలకు ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని పంచటమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే అరికపూడి గాంధీ







**శేరిలింగంపల్లి,నవంబర్ 12 (వార్తాప్రభ):** మియపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లోని గుర్నాథమ్ చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టిన చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా చెరువును బుధవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగ వాడ్ మరియు నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని,చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని,చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని,చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.మియపూర్ లో అన్ని చెరువులకు సుందరికరణ భాగ్యము కలిగినది.త్వరలోనే మియపూర్ రూపురేఖలు మారునని దశ దిశ మారినది అని ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే నా లక్ష్యం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.గుర్నాథమ్ చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం,పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.మియపూర్ లోని చెరువులకు కు నేటి తో దశ దిశ మారినది అని,ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువులను అభివృద్ధి చేపట్టడం జరిగినది అని,మురికి కూపంలాంటి చెరువులకు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుళ్లుగా తీర్చిదిద్దాడమే ధ్యేయం గా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని,గుర్నాథమ్ చెరువు పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యం గా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని,లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ని మరియు సాఫ్ట్ వేర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.చెరువు సుందరికరణ,సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి పిఏసి చైర్మన్ గాంధీ తీసుకువస్తామన్నారు.అదే విధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యూజిడి) నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు,చెరువు కట్ట బలోపేతం,పునరుద్ధరణ పనులు,వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపట్టడం జరిగినదని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువచ్చామని అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువును సుందరవనం గా,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని,అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని,చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పటం జరిగినది.చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగింది.చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు మరియు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని,చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులు జయన్ నాయక్,నిలేష్ సింగ్,నిశాంక్ జోషి,హర్ష,తన్వీర్ షేక్ బ్లాక్ స్టోన్ గ్లోబల్ ఈ ఎస్ జి ప్రతినిధులు ఏరిక్,పారిస్ మరియు సి ఎస్ ఆర్ ఐటీ సంస్థ ప్రతినిదులు చైతన్య,రాము మరియు కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొడి చెత్తకు కిరాణా వస్తువుల పంపిణీ...



**గుడ్లవల్లేరు:నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొడి చెత్త సేకరణ చేసి తమకు అందించే ప్రజలకు కిరాణా వస్తువులను అందిచినట్లు విన్నకోట గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు అన్నారు. ఈ పథకానికి సంబంధించిన స్వచ్ఛ రథం బుధవారం మండలంలోని విన్నకోట గ్రామంలో పర్యటించింది. గ్రామంలోని ప్రజలందరూ తమ ఇళ్లలోని ప్లాస్టిక్, ఓల్డ్ బుక్స్, స్టీల్, కార్డ్ బోర్డు, అల్యూమినియం, ఐరన్, పేపర్ వంటి తమ పొడి చెత్త(డ్రై వేస్ట్) స్వచ్ఛ రథానికి అందజేశారు. ఆ పొడి చెత్తకు బదులుగా పప్పు, ఉప్పు, కారం, సబ్బు వంటి కిరాణా వస్తువులను పొందారు. తమకు సహకరించిన ఊరిని శుభ్రంగా, పచ్చగా ఉంచేందుకు కష్టపడుతున్న గ్రామస్తులను కార్యదర్శి నరసింహారావు అభినందించారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## కాలనీ అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి - ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, నవంబర్ 11, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 128 – చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటూ కాలనీ లోని సమస్యలను పరిష్కరించుకుంటూ కాలనీ ప్రగతి వైపుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, నూతన అధ్యక్షులు నరేందర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, బిసు వెంకటేష్, రామకృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రీధర్, నాగభూషణం,శివ పాటిల్, నర్సింహా, కృష్ణ రెడ్డి,ముప్పిడి నర్సింహా, మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవహారం కార్యక్రమాన్ని జయప్రదానికి సహకరించండి

**సీఐ కు వినతి పత్రం సమర్పణ**



**జగద్గిరిగుట్ట, నవంబర్ 12, (వార్తాప్రభ) :** గంజాయి వ్యతిరేక కమిటీ నాయకుల పిలుపు మేరకు మంగళవారం నాడు నిర్వహించిన అఖిల పక్షాల,అన్ని బస్తిల కమిటీల గంజాయి వ్యతిరేక సమావేశం తీసుకున్న నిర్ణయాలను జాగతగిరిగుట్ట పోలీస్ ఇన్స్పెక్టర్ బి వెంకటేష్ కు బుధవారం ఏ గంజాయి వ్యతిరేక కమిటీ సభ్యులు కలిసి వివరించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు,స్థానిక బస్తి కమిటీల ఆధ్వర్యంలో అన్ని బస్తిలలో గంజాయి వ్యతిరేక సమావేశాలు నిర్వహించాలని అదే విదంగా ఈ నెల బాలల దినోత్సవం సందర్బంగా అన్ని బస్తిల కమిటీల నాయకులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు,విద్యార్థులతో మానవహారాన్ని నిర్వహిచాలని నిర్ణయించడం జరిగిందని ఆ కార్యక్రమానికి హాజరై అందరికి ఐక్య సందేశం ఇవ్వాలని కోరడమైనదని సీఐ కూడా తమ సిబ్బంది పాల్గొంటుందని అదే విదంగా సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు,కాంగ్రెస్ నాయకులు సాయి పంతులు,బిర్ ఎస్ నాయకుడు సాజిద్,జనసేన నాయకులు సతీష్,లేనిన్ నగర్ నాయకులు సదానందం,సాయిలు, రాజు,రవీందర్,శ్రీనివాస్ నగర్ ఖాయుమ్,మైసమ్మ నగర్ బ్రహ్మానంద చారీ,కృష్ణ,వెంకటేష్, సోమయ్య నగర్ కుమార స్వామి,శ్రీనివాస్, ప్రజానాట్యమండాలి బాబు,ట్రాన్స్పోర్ట్ యూనియన్అధ్యక్షులు శ్రీనివాస్ చారీ బీరప్ప నగర్ చారీ దేవమ్మ బస్తి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పరిశీలన

**డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**



**దంతాలపల్లి నవంబర్12(వార్తా ప్రభ)** దంతాలపల్లి మండల కేంద్రంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి గుంతల మయంగా ఉండడంతో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ దంతాలపల్లి మండల కేంద్రంలో రోడ్డును పరిశీలించడం జరిగింది. అనంతరం ఆర్ అండ్ పిడి, డి ఈ, అధికారులతో చరవాణి ద్వారా రహదారి ప్యాచర్ వర్క్ పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా దంతాలపల్లి మండల కేంద్రం నుండి సూర్యాపేట వెళ్లే మెయిన్ రహదారి పై ఉన్న గుంతలను కూడా తక్షణమే పూడ్చాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు, సూర్య తెలుగు దినపత్రిక తొర్రూర్ డివిజన్ ఆర్ సి రిపోర్టర్ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న నాయకులు పట్టాభి తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## బీహార్ ఎగ్జిట్ పోల్స్ సర్వేలకు వెరీ బ్యాడ్ ట్రాక్ రికార్డు

బీహార్ లో ఇలా ఎన్నికలు ముగిసాయో లేదో అలా వెల్లువలా ఎగ్జిట్ పోల్స్ వచ్చి పడ్డాయి. తమాషా ఏంటి అంటే సర్వే చేసిన ప్రతీ సంస్థ కూడా ఎన్డీయేకే పట్టం కట్టడం, కనీసం ఏ ఒక్క సంస్థ కూడా మహా కూటమి ఘట్ బంధన్ గెలుపు దరిదాపుల్లోకి వస్తుందని చెప్పలేదు. ఇది చాలా ఆశ్చర్యానికి గురి చేసిన విషయంగా అంతా చూస్తున్నారు. మరో వైపు చూస్తే ఎగ్జిట్ పోల్స్ ని అంచనా కట్టిన సంస్థల ట్రాక్ రికార్డ్ సైతం ఇపుడు చర్చకు వస్తోంది. ఈ సంస్థలు గతంలో చెప్పినది ఏ మేరకు జరిగింది అంటే లేదనే అంటున్నారు. అంత వరకూ ఎందుకు 2020లో ఈ సంస్థలే ఇచ్చిన సర్వేలు చూస్తే అంతా రివర్స్ లో ఫలితాలు వచ్చి వీటి క్రెడిబిలిటీని తీసి పక్కన పెట్టేశాయని గుర్తు చేస్తున్నారు. విచిత్రం ఏంటి అంటే బీహర్ లో ఎన్డీయే భారీ మెజారిటీతో గెలిచి తీరుతుందని కొన్ని సంస్థలు ఏకపక్షంగా ఇచ్చిన అంచనాలు అలా ఉంటే మెయిన్ స్ట్రీమ్ మీడియాకు చెందిన వారు అయితే మౌనంగా ఉన్నారు. వారి నుంచి ఏ రకమైన అంచనా కానీ సర్వే కానీ రాకపోవడమే విడ్డూరం అని అంటున్నారు. ఎందుకు అంటే ఎంతో కొంత క్రెడిబిలిటీ ఉన్న కొన్ని ప్రధాన వార్తా సంస్థలు మాత్రం ఈ ఎగ్జిట్ పోల్స్ కి దూరంగా ఉండడం. అవి ఎందుకు అలా దూరం పాటించాయి, మరికొన్ని ఏజెన్సీలు ఎందుకు ఇలా జడలు విప్పుకుని మరీ అధికార పక్షానికి చప్పట్లు కొట్టాయన్నదే ఇపుడు జరుగుతున్న చర్చ. ఇక బీహార్ ఓటర్ల మనసులో ఏముందో చెప్పడం చాలా కష్టమని గతంలో అనేక సందర్భాలలో రుజువు అయింది అని అంటున్నారు. ఎపుడూ కూడా ఎగ్జిట్ పోల్స్ ఈ విషయంలో విఫలం అవుతున్నాయని అంటున్నారు 2020లో జరిగిన ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా మహా ఘట్ బంధన్ గెలిచి తీరుతుందని అంచనా వేశాయి. ఇందులో ప్రధాన వార్తా సంస్థలు కూడా ఉన్నాయి. తీరా ఈవీఎంలను ఓపెన్ చేస్తే ఎన్డీయే ప్రభంజనం కనిపించి సర్వేలు మొత్తం తప్పు అయిపోయాయి. దీని కంటే ముందు 2015లో బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎగ్జిట్ పోల్ సర్వేలు చెప్పింది ఒకటి అయితే జరిగింది మరొటి అన్నది గుర్తు చేస్తున్నారు. ఆనాడు కూడా ఇండియాటుడే-యాక్సిస్, టైమ్స్ నౌ-సీఓటర్, టీవీ9 వంటి ప్రముఖ మీడియా సంస్థల సర్వేలు తప్పాయని అంటున్నారు. నితీష్ కుమార్ ఆర్జేడీ కలసి అప్పట్లో పోటీ చేస్తే ఎన్డీయేది గెలుపు అని సర్వేలు అంచనా కట్టాయి. కానీ వచ్చింది నితీష్ ఆర్జేడీ కూటమి అని గుర్తు చేస్తున్నారు. ఈ మాట మీద మహా ఘట్ బంధన్ నేతలు ఉన్నారు. మరోసారి ఎగ్జిట్ పోల్స్ సర్వేలు తప్పు అని తేలబోతున్నాయని గెలిచేది తామే అని ఆ కూటమి నేతలు విశ్వసంతో ఉన్నారు. అయితే బీహార్ ఓటర్ల నాడి ఏమిటి అన్నది గడచిన ఎన్నికలో పసిగట్టడంలో ఫెయిల్ అయిన కారణంగానే ఈసారి ఇండియా టుడే, ఏబీపీతో పాటు సీఓటర్ వంటి సంస్థలు కూడా ఎగ్జిట్ పోల్స్ ఊసే ఎత్తలేదని అంటున్నారు. తాము ఏమి చెప్పినా రివర్స్ లో ఫలితాలు వస్తే క్రెడిబిలిటీ పోతుందనే గమ్మున ఉన్నాయట. ఇలా బ్యాడ్ ట్రాక్ రికార్డు ఎగ్జిట్ పోల్స్ కి ఒక్క బీహార్ లోనే ఉండడం విశేషం. దీంతో ఈ నెల 14న ఏమి జరుగుతుంది అన్నది మరింత ఉత్కంఠను పెంచుతోంది. చూడాలి మరి ఎగ్జాక్ట్ ఫలితాలు ఎలా ఉంటాయో. బీహార్ పీఠం ఎవరిదో.

## ప్రతి రైతుకు యూరియా కార్డు తప్పనిసరి



**చేజర్ల నవంబర్ 12 (వార్తాప్రభ)** మండలంలోని రైతులకు కావాల్సిన యూరియా తగినంత అందుబాటులో ఉంచుతామని రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రతి రైతు యూరియా కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హిమబిందు తెలిపారు. మండలంలోని చిత్తలూరు పాడేరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు సాగు చేస్తున్న సమయంలో తప్పనిసరిగా విత్తన శుద్ధి పాటించాలని సూచించారు. వ్యవసాయ శాఖ సూచించిన మందులతో విత్తన శుద్ధి చేసుకుని నారు పోసు కోవాలని తెలిపారు. దీనివలన నాటిన 20 వరకు తెగుళ్లు సోకకుండా ఉండంచాన్ని తెలిపారు. అదేవిధంగా పెరుమాళ్ళ పాడు గ్రామంలో మండల కన్వీనర్ షేక్.సిరాజుద్దీన్ రైతులు లకు యూరియా కార్డు మరియు యూరియా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వివిఎలు జాన్సీ హజరత్ మమతా మరియు రైతులు పాల్గొన్నారు.

## దుష్టులతో కడు జాగ్రత్త!




ప్రేమగా కరిసినా
కసిగా కాటేసినా
ప్రమాదము పాముతో
అలాగే దుష్టులతో
తలలో సర్పానికి
నిలువెల్లా దుష్టునికి
ఉంటుందోయి! విషము
అక్షరాలది నిజము
జాగ్రత్త! దుష్టులతో
మోసకారి జనులతో
లేక బ్రతుకు శిథిలము
మిగులునోయి భస్మము
దుర్మార్గుల స్నేహము
మిక్కిలి హానికరము
ఉంటేనే దూరము
ఎంతైనా క్షేమము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## ప్రతినెలా పేదలకు అన్నదానం చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు

**కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు శ్లాఘనీయం....**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోనికళ్ళే లలిత వీధిలో 48నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం నిర్వహిస్తున్న కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు శ్లాఘనీయమని పలువురు ప్రశంసలు కురిపించారు. అజిత్ సింగ్ నగర్కళ్ళే లలిత వీధిలో 48నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం పేదలకు నిర్వహిస్తున్నామని కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. సింగ్ నగర్ ప్రాంతంలో దివంగత కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో బుధవారం పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయదుర్గ,మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ దివంగత కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 48నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్ధిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇకనుండి శ్రీ కనకదుర్గమ్మ వారి భక్తులకు ట్రాఫిక్ సమస్యల నుండి మోక్షమే

- వాహనాలు పార్కింగ్ రద్దీ నియంత్రణ కోసం పోలీసులు కసరత్తు
- క్షేత్రస్థాయిలో పలు ప్రాంతాల్లో సర్వే నిర్వహించిన ట్రాఫిక్ డి సి పి షేక్ షరీన్ బేగం





**విజయవాడ పశ్చిమ నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బెజవాడ కనకదుర్గమ్మ వారి భక్తులకు ఇకనుండి ట్రాఫిక్ సమస్యలకు, వాహనాల పార్కింగ్ సమస్యలకు మోక్షానికి మార్గాలు సుమగమవుతున్నాయి. శుక్ర శని,ఆది వారాల్లో భక్తుల రద్దీ..... అలాగే అన్ని రకాల వాహనాల రద్దీ వల్ల ట్రాఫిక్ అంతరాయం, ట్రాఫిక్ జామ్ తదితర ఇబ్బందులు ఎదురవ్వడం లాంటి సమస్యల పరిష్కరించడానికి ట్రాఫిక్ డి సి పి షేక్ షరీన్ బేగం రంగంలోకి దిగారు. ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల ప్రకారం ట్రాఫిక్ డిసిపి శ్రీమతి షేక్ షరీన్ బేగం, శాంతిభద్రతల విభాగం ఏ డి సి పి జి రామకృష్ణ గ, వెస్ట్ ఏసిపి దుర్గారావు , వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు , వన్ టౌన్ సిఐ గురు ప్రకాష్ , వన్ ట్రాఫిక్ సిఐ ఉమామహేశ్వరరావు లు బుధవారం క్షేత్ర స్థాయిలో రంగంలో దిగారు. అమ్మవారి టెంపుల్ దగ్గరకు శుక్రవారం శనివారం మరియు ఆదివారం రోజులలో విజయవాడ మరియు పరిసర ప్రాంతాల నుంచి, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు , వారి వాహనాల పార్కింగ్ కి సంబంధించి క్షేత్రస్థాయి పరిశీల నిమిత్తం కుమ్మరిపాలెం దగ్గర ఉన్న టీటీడీ వారి ఖాళీ స్థలము, మోడల్ గెస్ట్ హౌస్ వెనక గల ఖాళీ స్థలం విసులుబాటును ట్రాఫిక్ డిసిపి పరిశీలించారు. కనకదుర్గ నగర్ నందున్న పార్కింగ్ ప్రదేశం ను, బొడ్డు రాయి దగ్గర, విఎంసి పార్కింగ్ మొదలైన ప్రదేశాలను పరిశీలించి అక్కడ కార్లను ఎక్కువగా పార్కింగ్ పెట్టించే విధంగా క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ గల పార్కింగ్ వెసులుబాటును ప్రత్యక్షంగా పరిశీలించారు. శుక్ర, శని, ఆది వారాలలో భక్తులు వచ్చే రద్దీ, వారు వేసుకొచ్చే వాహనాల పార్కింగ్ సంబంధించి టెంపుల్ ఈవో శీను నాయక్ తో మాట్లాడారు. ట్రాఫిక్ డిసిపి శ్రీమతి షరీన్ బేగం మాట్లాడుతూ ఈ మూడు రోజుల్లో వచ్చే భక్తులు మరియు వాహనదారులు ఇబ్బంది పడకుండా ఉండేవిధంగా క్షేత్రస్థాయిలో పరిశీలించామని, టెంపుల్ పార్కింగ్, కనకదుర్గ నగర్, మొదలైన పార్కింగ్ టెండర్ కాంట్రాక్టర్ వాళ్లతో మాట్లాడి ఎక్కువ మొత్తంలో పార్కింగ్ పెట్టించే విధంగా తగు సూచనలు చేశామని తెలిపారు. బుధవారం వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సిఐ ఉమామహేశ్వర కి, సెక్టర్ టు సిఐ సురేష్ కి తగు సూచనలు చేశారు.

## భవన నిర్మాణానికి అనుమతి కచ్చితంగా ఉండాలి





**విజయవాడ పశ్చిమ నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భవన నిర్మాణానికి అనుమతి కచ్చితంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్ అన్నారు. బుధవారం ఉదయం చీఫ్ సిటీ ప్లానర్ ఆదేశాల మేరకు, కార్పొరేషన్ పరిధిలోని ఉన్న అనధికార నిర్మాణాలపై చర్యలు చేపట్టారు, ఈ ప్రక్రియలో పంట కాలువ రోడ్డు, పటమట, విద్యాధరపురం, ముత్యాలంపాడు, శివాలయం స్ట్రీట్, వన్ టౌన్, బాబురావు స్ట్రీట్, కృష్ణలంక, గుణదల లో ఉన్న అనధికార కట్టడాలను గుర్తించి తొలగింపు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ సందర్భంలో చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకోబడతాయని, విఎంసి టౌన్ ప్లానింగ్ బృందం నిరంతర పరిశీలన చేపట్టి, అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగించే కార్యక్రమం కొనసాగిస్తోందని, కావున నగర ప్రజలు తమ నిర్మాణాలు అనుమతులతోనే చేపట్టవలెనని, లేనిపక్షంలో విధినిర్వహణ చర్యలు తప్పవని తెలిపారు.

## అనధికార భవనాలను క్రమబద్ధీకరించడానికి అవకాశం

**విజయవాడ పశ్చిమ నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనధికార భవనాలను క్రమబద్ధీకరించడానికి "భవన క్రమబద్ధీకరణ పథకం, 2025 (బి పి ఎస్ -2025)"ను (G.O.MS.No. 225, 12-11-2025) ద్వారా 1985 జనవరి 1వ తేదీ తర్వాత మరియు ఆగస్టు 31, 2025వ తేదీ లోపు నిర్మించిన అనధికార భవనాలు, లేదా ఆమోదిత ప్లాన్కు విరుద్ధంగా నిర్మించిన అదనపు నిర్మాణాలు క్రమబద్ధీకరణకు అర్హులని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కే సంజయ్ రత్నకుమార్ తెలిపారు. అర్హులైన భవన యజమానులు దరఖాస్తు చేసుకోవడానికి, నియమాలను నోటిపై చేసిన తేదీ (అనగా 12-11-2025) నుండి 120 రోజుల కాల వ్యవధి అని, కావున, అర్హులు నిర్ణీత గడువులోపు ఆన్లైన్ వెబ్సైట్ www.bps.ap.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రజలని కోరారు. దరఖాస్తులు ఆన్లైన్ పోర్టల్ www.bps.ap.gov.in ద్వారా మాత్రమే సమర్పించాలని, దరఖాస్తులను అర్హత కలిగిన లైసెన్స్ టెక్నికల్ పర్సనల్ (ఎల్ టి పి ఎస్ ) ద్వారా తయారు చేసి, అవసరమైన పత్రాలతో కలిపి ఆన్లైన్ మాడ్యూల్లో అప్లోడ్ చేయాలని, ఈ పథకం కింద 31.12.1997కు ముందు నిర్మించబడిన భవనాలకు ప్రభుత్వం క్రమబద్ధీకరణ రుసుముపై 25% రాయితీ వర్తిస్తుందని, దీని కోసం 31.12.1997 లోపు చెల్లించిన ప్రాపర్టీ ట్యాక్స్ రశీదు జతపరచాలని, కాబట్టి అర్హులైన అన్ని భవన యజమానులు నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకొని తమ భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని చీఫ్ సిటీ ప్లానర్ కోరారు. 31-08-2025 తర్వాత కట్టబడిన ఏ భవనం లేదా అంతస్తుకూ ఈ స్కీమ్ వర్తించదని, అలా దరఖాస్తు చేస్తే ఎల్ టి పి , యజమానిపై కఠిన చర్యలు తీసుకొనబడనని, దరఖాస్తు దాఖలు చేసిన తర్వాత కూడా భవనంలో మరే విధమైన అనుమతి లేని కట్టడం చేస్తే, దరఖాస్తు రద్దు చేస్తారని అన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో మేఘన ప్రతిభ



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 12 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో మూలపాడు జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని యు.మేఘన ప్రతిభ కనబర్చింది. విజయవాడ పటమట కేబీసీ బాలుర స్కూల్ లో ఈ నెల 8 నుంచి 10 వరకు ఎస్ జీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించారు. అండర్ - 17 విభాగంలో మూలపాడు విద్యార్థిని మేఘన అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచింది. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని మేఘనను ప్రధానోపాధ్యాయుడు డేవిడ్ రాక్ ఫెల్లర్, ఫిజికల్ డైరెక్టర్లు ఎం.డి.వహీదా బేగం, సిహెచ్.శ్రీనివాసరావు, రషీద్, స్కూల్ కమిటీ సభ్యులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ఐఎంఏఆధ్వర్యంలో 14 న మధుమేహం ఉచిత స్క్రీనింగ్ పరీక్షా శిబిరం

**గుంటూరు టౌన్ నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నవంబర్ 14వ తేదీన "ప్రపంచ మధుమేహ నిరోధక దినం" సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో "మధుమేహం ఉచిత స్క్రీనింగ్ పరీక్ష శిబిరం ,శాస్త్రీయ అవగాహన సభ" నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ టి. సేవ కుమార్ డాక్టర్ బి. సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు .శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు గుంటూరు అమరావతి రోడ్ లోని ఆలా హాస్పిటల్ వెనుకగల తన్వికా ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఈ శిబిరంను గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్, చల్లా ఓబులేసు ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి .నందకిషోర్, శాస్త్రియ అవగాహన సభలో ముఖ్య వక్తగా ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ భరణి బెల్లం , కార్యక్రమం సమన్వయకర్తలు డాక్టర్ ఈదర కృష్ణమూర్తి, డాక్టర్ డి. అమరలింగేశ్వరరావు, ఐఎంఏ గుంటూరు శాఖ ఉపాధ్యక్షులు, డాక్టర్ మోపర్తి శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ చిలకల శ్రీనివాసరెడ్డి తదితరులుపాల్గొంటారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు. సాయంత్రం వైద్యులకు సీ ఎం ఈ కార్యక్రమం 14వ తేదీ సాయంత్రం 8 గంటలకు జీఎంఏ హాల్లో ఐఎంఏ వైద్యులకు "మధుమేహం చికిత్సలో ఆధునిక ఆవిష్కరణ"లపై నిరంతర వైద్య విద్యా కార్యక్రమం ఉంటుందని, ఆ కార్యక్రమంలో ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కొంగర శ్రీకాంత్ ప్రసంగిస్తారన్నారు. వైద్యులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు .

## ఢిల్లీ లో మంత్రి నారా లోకేష్ కి టిడిపి ఎంపీలు ఘనస్వాగతం

**సహచర ఎంపీలతో స్వాగతం పలికిన ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి కర్టెన్ రైజర్ ప్రోగ్రామ్ లో పాల్గొనేందుకు బుధవారం ఢిల్లీ విచ్చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ ఎంపీలు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఢిల్లీ విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ కు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , ఎంపీలు బైరెడ్డి శబరి, సానా సతీష్,ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు.

## మహిళా కానిస్టేబుల్ అప్రమత్తత విలువ ఓ నిండు జీవితం

**ఆత్మహత్య కి ప్రయత్నించిన మహిళ ప్రాణాలను కాపాడిన ఎన్.టి.ఆర్.జిల్లా ట్రాఫిక్ పోలిసులు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జీవితంలో ఎదురయ్యే సమస్యలను తట్టుకోలేక ఓ మహిళ ఆత్మహత్య యత్నాన్ని ఓ మహిళా కానిస్టేబుల్ అప్రమత్తంగా తిప్పికోట్టింది. కనిరెప్ప పాటులో స్పందించిన కానిస్టేబుల్ ఓ అభాగ్యురాలికి పునర్జన్మ ఇచ్చింది ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి..... కృష్ణా జిల్లా ఉయ్యూరు గ్రామానికి చెందిన వివాహిత కుటుంబ సమస్యల నేపథ్యంలో భర్త తో గొడవపడి చనిపోతానని చెప్పి విజయవాడ వచ్చి కృష్ణానదీ బ్యారేజ్ పై నుండి దూకడానికి ప్రయత్నించిన సమయంలో విధులు ముగించుకుని అటువైపుగా వెళుతున్న మహిళా ట్రాఫిక్ పోలీస్ (పి సి నెంబర్ 3250) జి. నవ్య అప్రమత్తమై ఆమెను వెనుకనుండి పట్టుకుని కిందకు దింపి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వారికి అప్పగించింది. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వారు ఆ మహిళ కు కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. మహిళ కుటుంబ సభ్యులు పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఒక మహిళ ప్రాణాలను కాపాడిన మహిళా కానిస్టేబుల్ జి.నవ్య ను ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరీన్ బేగం ప్రత్యేకంగా అభినందించారు. కాగా తమ సహచర కానిస్టేబుల్ ఓ మహిళ ప్రాణాలు కాపాడి నందుకు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**విజయవాడ, నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ ఠాగూర్ గ్రంథాలయం విజయవాడ నందు జరగబోవు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ది 14.11.25 నుండి 20 11.25 వరకు జరుగు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ ను స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు చేతుల మీదగా ఆవిష్కరించబడెను. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాలు కే రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పౌరుడి కల సొంత ఇల్లు- జిల్లా కలెక్టర్ డికే బాలాజీ

**మచిలీపట్నం నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో పేదలందరూ సొంతింటి కల నిజం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే రాయచోటిలో 3,00,192 గృహ గృహ ప్రవేశాల ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యంలో నగరంలోని చింతగుంటపాలెంలో పి ఎం ఏ వై అర్బన్ 1.0 పథకం కింద కుప్పా శ్రీనివాసరావు, సిద్దినేని యానాది రావు నిర్మించుకున్న గృహాలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తో కలిసి ప్రారంభించారు. అనంతరం కటకం లక్ష్మీనారాయణ ఫణి కుమారీలకు చెందిన పీఎంఏవై 2.0 గృహ నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఆర్టీసీ చైర్మన్ పూజలు నిర్వహించి లబ్ధిదారులను అభినందించారు. అనంతరం దేశాయిపేటలో ఉన్న శ్రీ విన్నకోట వెంకటస్వామి నాయుడు కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకం కింద జిల్లాలో 6,708 గృహాలు పూర్తయ్యాయన్నారు. అందులో మచిలీపట్నంలో నియోజకవర్గంలో 1,101 గృహాలు పూర్తయ్యాయన్నారు. ఇల్లు అనేది ప్రతి ఒక్క పౌరుడి కల అని సొంత ఇల్లు ఉంటే అద్దె ఖర్చులు ఆదా అవుతాయని, ఏ పనైనా చేసుకోవచ్చని భరోసా ఉంటుందన్నారు. చాలామంది లబ్ధిదారులు వారికి మంజూరైన ఇల్లు పూర్తి చేసుకున్నారన్నారు.ఇంకా కొంతమంది ఇల్లు మంజూరు కానీ కొత్త వారికి పిఎంఏ వై 2.0 పథకం కింద ఈ నెలాఖరి వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ పథకంలో గృహ నిర్మాణానికి 2. 50 లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం



అందిస్తుందన్నారు. సంక్షేమ పథకాలకు ఆద్యులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. పేదవారికి కూడు గుడ్డ నీడ కల్పించాలన్నదే ఆయన కోరికన్నారు. జిల్లాలో 6 వేల గృహాలను, మచిలీపట్నం నియోజకవర్గంలో 1,101 గృహాలను పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశాలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్న వాటిని అధిగమిస్తూ పేదవారికి ప్రాధాన్యతనిస్తూ పలు సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. పిఎంఎ వై 2.0 పథకం కింద 60 శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ 2.50 రూపాయల మేరకు ఆర్థిక సహాయంతో లబ్ధిదారులకు గృహాలను మంజూరు చేస్తుందన్నారు.ప్రభుత్వం ఉచితంగా స్థలాలు కూడా ఇస్తోందని, గతంలో ఒక సెంటు స్థలం ఇవ్వడంతో పేద ప్రజలంతా చాలా ఇబ్బందులు పడ్డారని నేడు తమ ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలాలు ఇస్తున్నామన్నారు. అలాగే ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. గతంలో బస్సుల్లో 30 శాతం మంది మహిళలు ప్రయాణిస్తుండగా నేడు 70 శాతానికి పెరిగిందన్నారు. మహిళలు ఉద్యోగాలకు, కూలి పనులకు, ఆసుపత్రులకు ఎక్కడికి పోవాలన్నా ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేస్తూ వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తాను ఆర్టీసీ చైర్మన్గా ఉన్న సమయంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని , అందులో భాగంగానే ఈనెల 13వ తేదీన విశాఖపట్నంలో సిఐఐ సమావేశం నిర్వహిస్తోందన్నారు. ఎంతోమంది పారిశ్రామికవేత్తల నుండి వివిధ పెట్టుబడులు రాబోతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలబడే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు,ఈ ఈ. వెంకటరావు, రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకే నారాయణ ప్రసాద్, రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణికుమార్, మచిలీపట్నం అర్బన్ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు వెంకటస్వామి, సుబ్రహ్మణ్యం తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన 'జాగృతి యాత్ర' బృందం

**- ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు శ్రీసిటీ స్ఫూర్తిదాయకమంటూ ప్రశంస**






**తిరుపతి నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి):**జాగృతి యాత్రా బృందానికి చెందిన 525 మంది సభ్యులు గురువారం సాయంత్రం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలను తయారుచేసే లక్ష్యంతో ముంబై కి చెందిన జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశమంతా 8 వేల కిలోమీటర్లు పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను (రోల్ మోడల్‌లు) కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తి నింపుతుంది. శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి యాత్రా బృందానికి సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక కేంద్రం ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. పర్యటనలో భాగంగా యాత్రికులు శ్రీసిటీ పరిసరాలు, పారిశ్రామిక పురోగతిని నేరుగా వీక్షించడంతో పాటు పలు బ్యాచ్ లుగా విడిపోయి డైకిన్, బ్లూ స్టార్, లావాజ్జా, ఈ ప్యాక్, పెప్సికో, అంబర్, రాక్‌వర్త్, బెర్గెన్ పైప్ సపోర్ట్స్, ఆర్ ఎస్ బి ఎం డి ఏ ఎల్ ఎఫ్ ట్రాన్స్‌మిషన్, బ్రేక్స్ ఇండియా, డైకి అల్యూమినియం పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, సుస్థిర పర్యావరణ వ్యవస్థ, ఉపాధి, వివిధ రకాల ఉత్పత్తులు వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. తమ బృందానికి సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశుతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెట్టుబడులు మరియు ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు అపార అవకాశాలు వున్న సంపూర్ణ వ్యాపార నగరానికి శ్రీసిటీ ఒక చక్కటి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. 2016 నుంచి నేటి వరకు 8 పర్యాయాలు తమ బృందం శ్రీసిటీని సందర్శించిందని, ప్రతిసారి సభ్యులందరిలో శ్రీసిటీ చెరగని ముద్ర వేసిందని వ్యాఖ్యానించారు.పరిశ్రమల సందర్శన అనంతరం బుధవారం రాత్రి వారి రోల్ మోడల్ గా ఎంచుకున్న డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి జాగృతి సభ్యులతో సమావేశమవుతారు. ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా శ్రీసిటీ ప్రయాణం, దార్శనికత, సవాళ్లు, మైలురాళ్లను వివరిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తారు.

## ప్రాచుర్యం పొందిన యూట్యూబ్ ఛానల్ కు అక్రిడేషన్ ఇవ్వాలి

**మంత్రి నారా లోకేష్ కు ఆదం న్యూస్ సిఈవో ఆదాం విజ్ఞప్తి**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 12(వార్తా ప్రభ ప్రతినిధి):**నిత్యం ప్రజాసేవలో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేస్తున్న యూట్యూబ్ ఛానల్స్ సైతం అక్రిడేషన్ మంజూరు చేయాలని.... వారిని కూడా జర్నలిస్టులుగా గుర్తించాలని మంత్రి నారా లోకేష్ కు ఆదామ్ న్యూస్ సిఈవో ఆదాం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పాదయాత్ర సమయంలో నారా లోకేష్ యూట్యూబ్ ఛానల్స్ కు అక్రిడేషన్ ఇస్తానని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. నూతన అక్రిడేషన్ల గారికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి విదితమే. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అక్రేషన్లు జారీ చేయనున్నారు.

## మంత్రి ఫారూఖ్ చేతుల మీదుగా మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా కు జీవిత సాఫల్య అవార్డు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 12(వార్తా ప్రభ ప్రతినిధి):**విజయవాడ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న మహమ్మద్ ఇర్ఫాన్ పాష కు ఉర్దూ భాష అభివృద్ధి మరియు విద్యారంగంలో చేసిన కృషికి ఉర్దూ అకాడమీ జీవిత సాఫల్య పురస్కారం ప్రధానం చేశారు. 25 వేల నగదు, జ్ఞాపక ను మంత్రి ఫారుక్ అందజేసారు. ఉర్దూ ఉపాధ్యాయుడిగా ముస్లిం మైనార్టీ పిల్లలకు విద్యారంగంలో చేసిన, కృషికి, వీరు పని చేసిన వివిధ గ్రామాలలో ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఉర్దూ భాష పట్ల అవగాహన కల్పించటం, ఉర్దూ పాఠశాలలకు విద్యార్థులు కొరకు విరాళాలను దాతల నుండి సేకరించడంలో కృషి చేసినందుకు ఈ అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ అవార్డు రావడం చాలా అదృష్టం గా భావిస్తున్నానని, అవార్డు రావటంతో పాటు తమ బాధ్యత పెరిగిందని, రాబోవు రోజుల్లో ఉర్దూ భాషాభివృద్ధి కొరకు ముస్లిం మైనార్టీ విద్యార్థుల కొరకు సేవలు అందించుటకు తన సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర మైనారిటీ సలహాదారులు ఎం.ఏ.షరీఫ్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, బొండా ఉమామహేశ్వరరావు, షాజహాన్ బాషా, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఆంధ్రప్రదేశ్ ముస్లిం మైనారిటీ హక్కుల పరిరక్షణ



సమితి అధ్యక్షులు జనాబ్ మొహమ్మద్ ఫరూక్ షుబ్లీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో పర్యాటక రంగమే కీలకం

**- జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు - ట్రెయినీ ఐఏఎస్‌లతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం, నవంబర్12 (వార్తా ప్రభ ప్రతినిధి):**స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి ముఖ్యమని.. ఈ ప్రగతికి పర్యాటక రంగ అభివృద్ధి చోదక శక్తి అని.. జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలతో కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ పొందుతున్న 20 మంది ట్రెయినీ ఐఏఎస్ అధికారులు ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ కింద జిల్లాలో పర్యటిస్తున్నారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ట్రెయినీ ఐఏఎస్ అధికారులతో కలిసి కొండపల్లి ఖిల్లాకు ట్రెక్కింగ్ చేశారు. ఖిల్లా చారిత్రక వైభవాన్ని వివరించారు. స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేస్తే చాలు.. చారిత్రక నేపథ్యం గురించి సమాచారం లభించే సాంకేతికత ట్రెయినీ ఐఏఎస్‌లకు వినూత్న పర్యాటక అనుభవాన్ని అందించింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంలో మంచి అభివృద్ధికి అవకాశాలున్నాయని.. ఈ నేపథ్యంలో పర్యాటకులకు మధురానుభూతులు మిగిల్చేలా పర్యాటక ప్యాకేజీలు అందుబాటులోకి తెస్తున్నామని, ఇప్పటికే టూరిజం గైడ్లుగా యువతకు శిక్షణ కూడా ఇచ్చామన్నారు. కొండపల్లి కోటను కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు చొరవ తీసుకుంటున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఏపీ అడ్వెంచర్ అసోసియేషన్ (ఏపీఏఏ) ప్రెసిడెంట్ డా. తరుణ్ కాకాని, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి.

**మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్**

**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై భారీ ర్యాలీ నిరసన.**



**కైకలూరు నవంబర్ 12 (వార్తా ప్రభ)** కూటమి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై నిరసన కైకలూరులో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం.రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ యత్నాలకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం.లో భాగంగా ఈరోజు ఏలూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు కైకలూరులో ప్రజా ఉద్యమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముందు కైకలూరు సంత మార్కెట్ వద్ద ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీగా కైకలూరు ఎమ్మార్వో కార్యాలయం వద్దకు వెళ్లి వినతిపత్రాన్ని సమర్పించారు.ర్యాలీ మొత్తం వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ, ప్రజా ఉద్యమానికి ఊపును తీసుకువచ్చారు.ఈ సందర్భంగా డిఎన్ఆర్ మాట్లాడుతూ,"స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి జగనన్న పరిపాలన వచ్చేంతవరకు రాష్ట్రానికి కేవలం 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించాలి, పేద ప్రజలకు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందాలి అన్న సంకల్పంతో జగనన్న 17 కొత్త మెడికల్ కాలేజీలను కేంద్రం ద్వారా శాంక్షన్ చేయించారు. కానీ ఇప్పుడు పీపీపీ పేరుతో వాటిని ప్రైవేటీకరించడం ప్రభుత్వం చేస్తున్న ఘోర తప్పిదం," అన్నారు. "ప్రభుత్వ నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమవుతాయి, పేద విద్యార్థులు మెడికల్ సీట్లు కోల్పోతున్నారు. దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీల్లో పీపీపీ విధానం లేదు. ప్రైవేటీకరణ ద్వారా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది, పేద విద్యార్థుల ఆశలపై నీళ్ళు జల్లినట్టవుతుంది.చివరగా ప్రభుత్వాన్ని ఉద్దేశించి,"ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి. నిర్మాణంలో ఉన్న అన్ని మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే పూర్తిచేసి నిర్వహించాలి," అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు.

## ఎపిహెచ్‌ఎమ్‌ఎల్ కాలనీ రోడ్ కి శంకుస్థాపన

**శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 12 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఎపిహెచ్‌ఎమ్‌ఎల్ కాలనీ వాసులు సరైన రోడ్డు లేక అవస్థలు పడుతుండటంతో కాలనీ వాసులు స్థానిక కౌన్సిలర్ ఉప్పుతల గోపాలరావు కి తెలియజేశారు.ఆయన కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ఎనిమిది లక్షల సిఆర్డిఏ నిధులతో రోడ్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధికి కృషి చేస్తానని,తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, స్థానిక కౌన్సిలర్ లతో కలిసి చర్చించి సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులు ఎమ్మెల్యేకు, చైర్మన్ కు ధన్యవాదాలు తెలిపారు.

## చేజర్ల లో టిడిపి కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం



**చేజర్ల నవంబర్ 12 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండల కేంద్రమైన బస్టాండ్ ఆవరణలో ఉన్న సాయి కళ్యాణ మండపంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు సూచనలతో చేజర్ల మండల కేంద్రంలో జిల్లా టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచలరెడ్డి మండల టీడీపీ సీనియర్ నాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి మండల టీడీపీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో చేజర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పార్టీ బలోపేతం దిశగా ప్రతి సభ్యులు పనిచేస్తారని కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ వేలూరు కేశవ చౌదరి మరియు మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా టెన్నికాయిట్ సబ్ జూనియర్ బాల, బాలికల జిల్లా జట్ల ఎంపికలు





**తిరుపతి : నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుపతి జిల్లా టెన్నికాయిట్ సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలు ఈనెల 16న ఆదివారం స్థానిక డి.ఆర్.డబ్ల్యు. కళాశాల గూడూరు నందు జరుగునని తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికకు హాజరగు విద్యార్థినీ విద్యార్థులు 01 /01 /2011 తేదీన గాని తర్వాత గాని జన్మించిన వారై ఉండవలెనని ఆయన పేర్కొన్నారు . విద్యార్థిని విద్యార్థులు వెంట పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం తీసుకొని రావలెను అని తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బండి శ్యామసుందరరావు,కార్యదర్శి గెరిటి చెంచయ్య ఒక ప్రకటనలోతెలియజేశారు.

## ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాదను కలిసిననల్లగోపుల చలపతి.

**నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.**



**కలిదిండి నవంబర్ 12 (వార్తా ప్రభ)** రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా నియామకంపై పిడుగు హరిప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేత,రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా నియామకం పొందిన అనంతరం, జనసేన పార్టీ నేత మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"నా పై నమ్మకంతో ఈ గౌరవ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కి నేను రుణపడి ఉంటాను. నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కైకలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తాను," అని తెలిపారు.అలాగే ఆయన, జనసేన ప్రభుత్వం శ్రామికుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు విస్తరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన డైరెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

## యువ నేత నారా లోకేష్ ను కలిసిన బండే శ్రీనివాసరావు



**కోడూరు, నవంబర్12( వార్త ప్రభ) :**రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి,యువ నేత నారా లోకేష్ ను కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా పలు విషయాలను నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లినట్లు, ముఖ్యంగా కోడూరు మండలంలోని పాలకాయ తిప్ప అవుట్ పాల్ స్లూయిజ్ రక్షణ గేట్ ల నిర్మాణం ,22ఏ భూముల సమస్య గురించి నారా లోకేష్ కు వివరించినట్లు బండే శ్రీనివాసరావు కోడూరు మండల పాత్రికేయులకు తెలిపారు

# ఆదర్శపరాయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

## ఎల్ బి ఆర్ సి ఇ లో ఘనంగా సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్" ర్యాలీ



మైలవరం:నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)సర్దార్ వల్లభాయ్ పటేల్ అందరికీ ఆదర్శప్రాయుడని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్ నుంచి కె యల్ రావు విగ్రహం వరకు రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా మై భారత్ (నెహ్రూయువకేంద్ర)ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన"సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్" ర్యాలీలో మైలవరం శాసనసభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగాశాసన సభ్యులు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించా రు.లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ దేశ చరిత్ర లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు స్వర్ణాక్షరాలతో లిఖించవచ్చని అన్నారు. వల్లభాయ్ పటేల్ ను ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించడం జరిగిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతను సాధించిన మహానేత గా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నా రు.కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎ. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 దేశీయ సంస్థానాలను భారత రాజ్యాంగంలో విలీనం చేయించడంలో ఆయన కృషి మరువలేనిదని అన్నారు. ధైర్యం, తెలివితేటలు, చర్చా పటిమతో ఈ మహత్తర కార్యక్రమాన్ని పూర్తి చేశారని కొనియాడారు.మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు , ఎల్ బి ఆర్ సి ఇ ట్రస్ట్ బోర్డ్ మెంబర్,డా.లకిరెడ్డి హనిమ రెడ్డి,జిల్లా యువజన సంక్షేమ శాఖ మేనేజర్ డి.సుబ్బారావు, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ కె. అప్పారావు,కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డా. శివ హరి ప్రసాద్,భారతీయ జనతా పార్టీ నాయకులు కొల్లి నాగేశ్వరరావు,ఎన్ఎస్ఎస్ పిఓ లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యువత పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలకు పిపిపి విధానాన్ని రద్దు చేయాలి

## నిరసన ర్యాలీ చేసిన పెడన వైసిపి




పెడన నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు తీసుకువస్తున్న పి పి పి విధానాన్ని రద్దు చేయాలని పెడన నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ఉప్పాల రాము డిమాండ్ చేశారు. టిడిపి రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం నాడు పట్టణంలో వైసిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన అనంతరం రాము పాత్రికేయులతో మాట్లాడారు. ఈ విధానాన్ని రద్దు చేయకపోతే అప్పటివరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామని హెచ్చరించారు. పేద వర్గాల వారు వైద్యవృత్తిని అభ్యసించేందుకు కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పర హారిక కూడా మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై దుమ్మెత్తి పోశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లుమైలా రత్నకుమారి వేముల సురేష్ ఎంపీపీలు కూనసాని గరుడ ప్రసాద్ రాజులపాటి వాణి వెలివల చినబాబు మలిశెట్టి రాజబాబు కటకం ప్రసాద్ దావు భైరవలింగం గరికపాటి రామానాయుడు పిన్నింటి మహేష్ బొడ్డు శ్యామలాదేవి మాదాసు బాబురావు బండారు మల్లికార్జున రావు ముత్యాల నాగేశ్వరావు జన్యావుల ఝాన్సీ కొండవీటి నాగబాబు అంకెం గిరిబాబు గుడిసేవ శ్రీనివాసరావు లోయ ఆంజనేయులు బండారు చంద్రశేఖర్ తిరుమాని శ్రీనివాసరావు శ్రీనివాసరావు దొడ్డిపట్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ నిధులతో పోలీసు వాహనాల అందజేత



కాకినాడ : నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పోలీసు శాఖ సేవల బలోపేతం కోసం తమ ఎంపీ నిధుల నుంచి రూ. 36 లక్షల విలువైన నాలుగు టియువి వాహనాలను కాకినాడ జిల్లా పోలీసు శాఖకు అందజేశారు.కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్శ్రీనివాస్ తమ ఎంపీ స్థానిక అభివృద్ధి నిధుల నుంచి మొత్తం రూ. 36 లక్షల నిధులను మంజూరు చేయగాఈ నిధులతో నాలుగు టియువి వాహనాలు కొనుగోలు చేసి పోలీసు శాఖకు అందజేశారు.పోలీసు సిబ్బంది తక్షణమే సంఘటన స్థలాలకు చేరుకోవడంలో వీటివల్ల సౌలభ్యం కలుగుతుంది.శాంతి భద్రతా పరిరక్షణ, నేర నిరోధక చర్యలు వేగవంతం అవుతాయి.%శీ%ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేందుకు ఈ వాహనాలు తోడ్పడతాయి.జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఎంపీకి పోలీసు శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పోలీసు శాఖ బలోపేతానికి ఎంపీ సహకారం అనుకరణీయమైనదని ఆయన అన్నారు.కార్యక్రమంలోకాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్,అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్ కాకినాడ ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్,స్పెషల్ బ్రాంచి డీఎస్పీ కె.వి. సత్యనారాయణ,పిఠాపరం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు,ఎన్టిఆర్ఐ వెంకట్రావు,ఐటీ కోర్ సిఐ డి. దుర్గా శేఖర్ రెడ్డి,కాకినాడ టౌన్ సిఐలు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన టిడిపి నూతన కమిటీ లు



పెడన నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) పెడన నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కమిటీలతో బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణంలోని తోటమూల టీడీపీ కార్యాలయంలో శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. పెడన నియోజకవర్గం పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు టీడీపీ ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నియోజకవర్గంలోని మండల క్లస్టర్ యూనిట్ గ్రామ బూత్ కమిటీల నూతన కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షులు క్లస్టర్ ఇన్ఛార్జులు యూనిట్ గ్రామ బూత్ కమిటీల సభ్యులు పార్టీ సిద్ధాంతాలకు ప్రజలకు విశ్వసనీయంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంలో ఈ కమిటీలే ముఖ్య పాత్ర పోషించాలని ఉద్ఘాటించారు. “ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి. మన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి చేరవేయాలి” అని పిలుపునిచ్చారు.స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాడాలని, ప్రజలకు అండగా నిలవాలని నూతన కమిటీలకు సూచించారు. కూటమి ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి వైకాపా చేసే దుష్ప్రచారాలను ఎండగట్టాలని నియోజకవర్గ ప్రజలకు టీడీపీ నే సరైన ప్రత్యామ్నాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నగేష్ డిసి చైర్మన్ పోతన స్వామి నాయుడు బంటుమిల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేయగా కార్యకర్తలు బాణా సంచ కాల్చారు

# తిరువూరు ఆర్ డి ఓ సుడిగాలి తనిఖీలు



విస్సన్నపేట నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక మండలంలో ఆర్డీవో మాధురి పలుచోట్ల సుడిగాలి తనిఖీలు నిర్వహించారు. ధాన్యం సేకరణ కేంద్రంలో గిట్టుబాటు ధర తేమ శాతం తదితర విషయాలపై రైతులు అని అడిగి తెలుసుకున్నారు. 20వ ఎఫ్ పి షాపు మరియు రాఘవ రైస్ మిల్ పుత్రెల తదితరాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, డిటి, ఎంఏఓ, పి పి సి స్టాఫ్ పాల్గొన్నారు.

# మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు



కోడూరు, నవంబర్12(వార్తా ప్రభ) :కోడూరు ప్రధాన సెంటర్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతున్న మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలలో భాగంగా బుధవారం కోడూరు మండల జనసేన పార్టీ యువ నాయకులు బచ్చు వెంకటేష్ మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి అనంతరం మండలి వెంకటకృష్ణారావు అవనిగడ్డ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి నేతలు, పాల్గొన్నారు.

# కొండపల్లిలో విద్యుత్ అధికారుల మెరుపు దాడులు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 12 (వార్తా ప్రభ ప్రతినిధి):కొండపల్లి సెక్షన్ లోని ఇబ్రహీంపట్నం డివిజన్ కు సంబంధించిన విద్యుత్ సర్వీసులను విద్యుత్ అధికారుల బృందాలు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్తును అందించే క్రమంలో విద్యుత్ చౌర్యాన్ని అరికట్టే చర్యల్లో భాగంగా కొండపల్లిలో 42 బృందాలుగా ఏర్పడిన విద్యుత్ అధికారులు తనికెళ్ల నిర్వహించినట్లు తెలిపారు. సుమారుగా 4,500 సర్వీస్ లను తనిఖీ చేసినట్టు తెలిపారు. తనిఖీ లలో విద్యుత్ చౌర్యం ఏమీ జరగనట్లుగా గుర్తించారు. మాల్ ప్రాక్టీస్ కేసులు 3 గుర్తించినట్లు, అదనపు విద్యుత్ లోడ్ నకు సంబంధించి రూ. 7 లక్షలు జరిమానాలు విధించి, నోటీసులు అందజేసినట్లు తెలియజేశారు. ఈ తనిఖీ లలో ఓ అండ్ ఎం సిబ్బంది, మరియు ఇంజనీర్లు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ తనిఖీలు ప్రతినెలా ఒక సెక్షన్ లో జరుగుతాయని తెలిపారు. 24 గంటలు విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సర్వీసు తీసుకున్న సమయంలో లోడ్ కంటే అదనంగా విద్యుత్ ను వినియోగదారులు వినియోగిస్తున్నట్లయితే ఏపీ ఆర్ సి ప్రకారం వాలంటరీ ఎడిషన్ స్కీమ్ ద్వారా 50% రాయితీ తో అదనపు లోడు ను నవంబర్ 30 లోపు పెంచుకునే సదుపాయాన్ని కల్పించినట్లు తెలియజేశారు. వినియోగదారులు పి ఎం సూర్యా ఘర్ పథకం ద్వారా సబ్సిడీ తో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.

# మీకోసం అర్జీల పరిష్కారం కోసం ఫ్రీ ఆడిట్ బృందంతో సమావేశం.



మచిలీపట్నం నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)గ్రీవెన్స్ రెడ్రస్సల్ అథారిటీ ( జి ఆర్ ఎ) అర్జీదారునికి సరైన ఎండార్స్మెంటు పంపితే మరల అర్జీ తెరుచుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఫ్రీ ఆడిట్ బృందానికి సూచిం చారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్పి వి.వి.నాయుడు తో కలిసి మీకోసం అర్జీల పరిష్కారం ు- ముఖ్యమైన అధికారులు, ఫ్రీ ఆడిట్ బృందంతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో అవగాహన కలిగించాక గ్రీవెన్స్ రెడ్రస్సల్ అథారిటీలుగా ఉన్న జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు వారి పరిధిలో మీ కోసం అర్జీలపై సజావుగా ఎండార్స్మెంట్లు ఇస్తున్నారన్నారు. జిఆర్ఏలు స్వయంగా మాట్లాడకపోయినా, ఎండార్స్మెంట్ ఇవ్వకపోయినా, మర్యాదగా మాట్లాడకపోయినా ఇందులో ఏమాత్రం లోటుపాట్లు ఉన్న అటువంటి వాటిని బృందం మరలా తెరవ వచ్చన్నారు.అయితే సజావుగా ఎండార్స్మెంట్ ఇచ్చినప్పటికీ తిరిగి అర్జీ తెరవడం సరైంది కాదని స్పష్టం చేశారు.పోలీస్ శాఖలో అర్జీదారులకు ఎండార్స్మెంట్ చదివి వినిపించి సంతకం తీసుకుంటున్నారే తప్ప వాటిని అజ్జిదారునికి అందజేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని ఇకపై అలా జరగకుండా చూసుకోవాలన్నారు.మీకోసం అర్జీలను ఏ విధంగా పరిష్కరించాలో, ఆన్లైన్లో ఏ విధంగా అప్లోడ్ చేయాలో ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖ జిల్లా అధికారి వారి పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి తప్పనిసరిగా అర్థమయ్యే విధంగా పూర్తిగా అవగాహన కలిగించాలన్నారు.జి ఆర్ ఎ రెడ్రస్సల్ ఫ్లాగ్ ను సరిగా పెట్టాలన్నారు.ఆడిట్ బృందం అవగాహన లోపంతో అనవసరంగా అర్జీలను తెరిచేటట్లు ప్రవర్తించవద్దన్నారు. సరిగా అర్జీలను పరిష్కరించని వారికి మెమోలను త్వరితగతిన పంపించేందుకు వీలుగా నమూనాలను సిద్ధం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో కేఆర్ఆర్సి ఎస్డిసి మీకోసం నోడల్ అధికారి శ్రీదేవి, డిపిఓ డాక్టర్ జే అరుణ, కలెక్టరేట్ మీకోసం పర్యవేక్షకులు బేగ్, ఫ్రీ ఆడిట్ బృందం పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చేయూత ఇళ్ల గృహ ప్రవేశాలు



విజయవాడ పశ్చిమ నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎన్డీయే కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని 55,56, డివిజన్ల టీడీపీ క్లస్టర్ ఇన్ ఛార్జ్ దనేకుల వెంకట సుబ్బారావు అన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన లబ్ధి దారులకు సొంతిల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించి పేదల కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందని, రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన పేదలందరికీ ఇళ్లను మంజూరు చేస్తూ సబ్సిడీ కింద రుణాన్ని అందిస్తుందని తెలుగు దేశం పార్టీ 56,57 డివిజన్ల క్లస్టర్ ఇన్ ఛార్జ్ దనేకుల వెంకట సుబ్బారావు అన్నారు.. పేదలందరికీ సొంతిల్లు అందించే పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం బుధవారం , విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో కూటమి పార్టీల నేతలు అట్టహాసంగా నిర్వహించారు.. పాత రాజరాజేశ్వరిపేట, మెయిన్ రోడ్ కు చెందిన లబ్ధిదారు యలమంచిలి మంగ, అల్లు అప్పల నాయుడు నగర్ కు చెందిన లబ్ధిదారు నక్కెళ్ళ శ్రీను ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.. 56 వ డివిజన్, పాత రాజరాజేశ్వరి పేట లో నిర్వహించిన గృహప్రవేశాల కార్యక్రమంలో 55,56, డివిజన్ల టీడీపీ క్లస్టర్ ఇన్ ఛార్జ్ దనేకుల వెంకట సుబ్బారావు హౌసింగ్ ఈ ఈ కపూర్,హౌసింగ్ డీ ఈ విజయ్ ఏ ఈ ఇర్ఫాన్ , ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,కూటమి నేతలు శ్యామ్ సుందర్, రౌతు వాసు, దేవకీ, లెవిన్ బాబు, సుజనా మిత్రా కోఆర్డినేటర్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా టీడీపీ 56,57, డివిజన్ల క్లస్టర్ ఇన్ ఛార్జ్ దనేకుల వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఏపీ వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించడం సంతోషకరమన్నారు..కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని 17 నెలల్లో లబ్ధిదారులకు ఇళ్లు పూర్తి చేసి అందించిందన్నారు.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రూ 1 లక్ష 80 వేల సబ్సిడీ పొందిన లబ్ధిదారులు యలమంచిలి మంగ , నక్కెళ్ళ శ్రీను ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు..

# ఇళ్ళంటే నాలుగు గోడలు కాదు.. భవిష్యత్తుకు భద్రత, చిరునామా.

## రాష్ట్రంలో ఒకేసారి 3 లక్షల గృహ ప్రవేశాలు

## వెల్ల గ్రామంలో సామూహిక గృహప్రవేశాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్



రామచంద్రపురం, నవంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇల్లు లేని నిరు పేదలకు ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి పార్టీ హామీ అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు ప్రభుత్వం కేటాయించిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం నియోజవర్గం వెల్ల గ్రామంలో జరిగిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. తొలుత పూజలు నిర్వహించి లబ్దిదారులు పెద్దిరెడ్డి సూర్య కుమారి ఏడుకొండల దంపతులు, మర్రెడ్డి సునీత జానకి రామయ్య దంపతులకు నూతన వస్త్రాలు అందించి గృహప్రవేశం చేయించారు. తమ సొంతింటి కల సాకారం కావడంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బీఎల్సీ కింద రాష్ట్రంలో నిర్మించిన 2,28,034 ఇళ్లు, పీఎంఏవై రాష్ట్రంలోగ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లలో లబ్దిదారులు గృహ ప్రవేశాలు జరిగాయన్నారు. మొత్తంగా 3,00,192 ఇళ్లకు ఒకేసారి ఈ గృహ ప్రవేశాలు జరిగాయని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 8,867 మంది పేదలకు గూడు కల్పించామన్నారు. అలాగే రామచంద్రపురం 12 వార్డు లో చిరిగినీడి దుర్గాప్రసాద్ అని లబ్దిదారుడు పీఎం ఏవై బి ఎల్ సి 2.0 పథకం కింద నిర్మించే గృహానికి మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. 2014 తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిందని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేసింది. 2.73 లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన మొత్తాన్ని బకాయి పెట్టింది. గత ప్రభుత్వం నిలిపేసిన ఇళ్ల నిర్మాణాలకు చెందిన బకాయి బిల్లులను దశల వారీగా కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దేవరకొండ అఖిల, ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, హౌసింగ్ పీడీ ఎమ్ వి నరసింహారావు ,హౌసింగ్ ఈ ఈ బి.వెంకటరమణ, డిఈ రాంబాబు, ఎంపీడీవో పద్మజ్యోతి, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలి తీవ్రతకు ముందస్తు రక్షణ

(సి.హెచ్.ప్రతాప్)

శీతాకాలం మళ్లీ తన చల్లని చాటును విస్తరించింది. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంగా అక్టోబర్ చివరినుంచి చలి ప్రభావం మొదలవుతుంటుంది. కానీ ఈ సంవత్సరం మాత్రం పరిస్థితులు సాధారణం కావని భారత వాతావరణ శాఖ (ఐఎమ్డీ) హెచ్చరించింది. గత కొన్నేళ్ల కంటే ఈసారి చలి తీవ్రత ఎక్కువగా ఉండవచ్చని, శీతల గాలులు మరింత పెరిగే అవకాశం ఉందని సూచించింది. వాతావరణ మార్పుల దుష్ప్రభావాలు అంచనాలకు అందని స్థాయిలో ఉన్న ఈ కాలంలో, కేవలం హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా, ప్రభుత్వ యంత్రాంగం సమగ్ర చర్యలతో ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఐఎమ్డీ అంచనాల ప్రకారం, ఈసారి ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ వంటి ఉత్తర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సగటు కంటే గణనీయంగా పడిపోవచ్చు. పొగమంచు, శీతల గాలులు ఎక్కువ రోజులు కొనసాగితే, అది పౌరుల ఆరోగ్యానికి, దైనందిన జీవనానికి పెద్ద సవాలుగా మారే ప్రమాదం ఉంది. హైపోథెర్మియా, శ్వాసకోశ సమస్యలు, గుండె పోటు వంటి అనారోగ్యాలు పెరిగే అవకాశం ఉంది. రవాణా వ్యవస్థ కూడా పొగమంచు బారిన పడితే, రోడ్డు, రైలు, విమాన రవాణా అంతరాయమై ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉంటుంది. వ్యవసాయ రంగం కూడా ఈ ప్రభావానికి అతీతం కాదు. కూరగాయలు, పండ్ల తోటలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది.చలి తీవ్రతకు అత్యంత ఎక్కువగా గురయ్యేది నిరాశ్రయులు, వృద్ధులు, చిన్నారులు మరియు మారుమూల గ్రామాల ప్రజలు. పట్టణాల ఫుట్పాత్లపై నివసించే నిరాశ్రయులు గడ్డకట్టే చలికి గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. తగిన వసతి, దుప్పట్లు లేని బలహీన వర్గాలు ఈ కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతుంటాయి. దినసరి కూలీలు, వీధి వ్యాపారులు చలి కారణంగా పనికి దూరమై ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో మానవ సంక్షేమం దృష్ట్యా, పశుసంపద రక్షణ కూడా ప్రభుత్వ బాధ్యతగానే పరిగణించాలి.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు వేగవంతమైన, మానవీయ చర్యలు చేపట్టడం అత్యవసరం. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో తాత్కాలిక రాత్రి ఆశ్రయాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలి. నిరాశ్రయులకు దుప్పట్లు, వెచ్చని దుస్తులు, వేడి పానీయాలు అందించే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. ఆరోగ్య శాఖను అప్రమత్తం చేసి, శీతల సంబంధిత వ్యాధుల చికిత్సకు అవసరమైన మందులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండేలా చూడాలి. వృద్ధులు, పిల్లలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. రవాణా శాఖ, పోలీసు శాఖల సమన్వయంతో పొగమంచు తీవ్రత ఉన్న ప్రాంతాల్లో వాహనదారులకు ముందస్తు సూచనలు ఇవ్వాలి. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో వేడి కోసం తగిన ఏర్పాట్లు అవసరం.ప్రతి జిల్లాలో ఒక ‘శీతాకాల కార్యాచరణ ప్రణాళిక’ రూపొందించి, విద్యుత్, ఆరోగ్యం, రెవెన్యూ, రవాణా శాఖల మధ్య సమన్వయం కల్పించాలి. గిరిజన, మారుమూల ప్రాంతాల్లో విద్యుత్, గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగడానికి చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ శాఖ రైతులకు చలి ప్రభావం నుండి పంటలు, పశువులను రక్షించుకునే మార్గదర్శకాలు, శిక్షణ అందించాలి.ఐఎమ్డీ హెచ్చరికలు కేవలం గణాంకాలుగా కాదు, పౌరుల భద్రతకు సంబంధించి ఒక బాధ్యతగా చూడాలి. చలిని తట్టుకోలేని వర్గాలకు అండగా నిలవడం ప్రభుత్వానికి మాత్రమే కాదు, ప్రతి పౌరునికి కూడా మానవీయ బాధ్యత. సమయానుకూల చర్యలు, సానుభూతి, అప్రమత్తత ు ఇవే ఈ శీతాకాల సవాలును ఎదుర్కోవడానికి అవసరమైన నిజమైన ఆయుధాలు

# స్మశాన వాటిక రహదారి జంగిల్ క్లియరెన్స్ పనులు



కోడూరు, నవంబర్(12వార్తా ప్రభ) :కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని యర్రా రెడ్డి పాలెం లో స్మశాన వాటిక రహదారి ముళ్ళ పొదలతో నిండిపోయి నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు పడుతున్న సమస్యను కోడూరు పట్టణ జనసేన అధ్యక్షులు కోట రాంబాబు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి జరుగు నాగ పవన్ కుమార్ తెలియజేయగా గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి జెసిబి ని వెంటనే పంపించినట్లు కోట రాంబాబు తెలిపారు.సమస్య చెప్పిన వెంటనే స్పందించిన కోడూరు గ్రామపంచాయతీకి,కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను జనసేన నేతలు పరిశీలించారు.కోట రాంబాబు, పూతబోయిన కరుణ్ కుమార్, పూత బోయన సీతారత్న సాయిబాబు, జరుగు ఆదినారాయణ,బచ్చు వెంకటేష్, అప్పికట్ల వినోద్ బండే సీతారామయ్య, బడే హనుమంతరావు కోట ప్రసాద్, కోట వేణుగోపాల్, కడవకొల్లు శీను తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా జిల్లా ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివ శంకర్ వార్తా ప్రభ,గన్నవరం

# కడప జిల్లాలో మన దేవాలయాలు

## శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం


సౌమ్య నాద స్వామి దేవాలయం.(నందలూరు)

(సి. రాజారెడ్డి, సీనియర్ పాత్రికేయులు,కడప)

వేదభూమిగా వినుతికెక్కిన భారత దేశంలో ప్రాచీన సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాలు, పుణ్యక్షేత్రాలలో కడప జిల్లాలోని నందలూరులో దాదాపు 1000 సంవత్సరముల చరిత్ర గలిగిన శ్రీ సౌమ్యనాథాలయం ఒకటి. శ్రీ సౌమ్యనాథస్వామి వారు స్వయంభువు అని కొందరు, నారద మునీంద్రుల వారిచే ప్రతిష్టించబడ్డారని మరి కొందరంటుంటారు. భువన మోహన సుందరుడైన శ్రీ సౌమ్యనాథుని ఆలయం తూర్పు అభిముఖమై రెండు ప్రాకారాలు కలిగియున్నది. ఈ రెండు ప్రాకారాలు ప్రధాన ఆలయానికి (గర్భగుడికి) చుట్టూ బలీయమైన రాతికట్టడాలతో నిర్మించబడి యున్నాయి. వెలుపలి ప్రాకారం దీర్ఘ చతురస్రాకారం కలిగి ఉత్తర దక్షిణ గోడకు మధ్యలో తూర్పు భాగాన మహాద్వారం (గాలిగోపురము) తూర్పు పడమర గోడలకు మధ్యలో ఉత్తరమున దక్షిణ గోపురము ద్వారాలు కలిగియున్నవి. ఈ మూడు ద్వారాలకు గోపురాలకు అనుసంధింపబడినదే మహా ప్రాకారం. ఈ ఆలయం దాదాపు 10 ఎకరాల విస్తీర్ణంలో 180స్తంభాలు కలిగి శోభాయమానంగా విరాజిల్లుతోంది. ఈ ఆలయ ఆవరణలో ఒక చిన్న కోనేరు, ఆంజనేయస్వామి మటపం, రాతి స్తంభం, బలిపీఠ:, ధ్వజస్తంభం, గరుడ మందిరం కలవు ఆవరణ బయట తెప్పోత్సవం జరిపేందుకు పెద్ద కోనేరు కలదు. శ్రీ సౌమ్యనాథస్వామివారి దేవస్థానంలో 1078 సంవత్సరం నుండి 1619వ సంవత్సరం వరకు అనేక రాజవంశాల వారు దేవస్థానానికి సమర్పించిన దానాలు, మాన్యాలు, కట్టడాలను గురించి వివరించారు. శాసనాలలో చోళులు, పొత్తపి తెలుగు చోళులు నెల్లూరు తెలుగు చోళులు, పాండ్యులు, కాకతీయులు, కాయస్థులు, విజయనగర మరియు మట్లి, రాజులు ఆలయానికి చేసిన అభివృద్ధి మరియు పాలన గురించి వివరించబడింది. సర్వదేవాది దేవుడైన శ్రీ సౌమ్యనాథస్వామి వారు చూపు తిప్పుకోలేనంత ఆకర్షణీయంగా నిలబడి వున్న భంగిమలో గర్భగుడిలో కొలువై వున్నారు. స్వామి సాధారణంగా వెండి కిరీటాన్ని ధరించి ఉంటారు. మరో కిరీటం కూడా ఇటీవల చేయించారు. పండుగ సమయాలలో, ఉత్సవ సమయాలలో అలంకరిస్తారు. అమెరికన్ డైమండ్స్ చేయించిన కిరీటం, నాలుగు చేతులతో వుండే స్వామి కుడిచేయిలో చక్రాన్ని, ఎడమ చేతి శంఖాన్ని ధరించి వుంటారు. మరో జతలోని కుడిచేయి అభయ హస్తంగాను, ఎడమచేయి కటిహస్తంగాను వుంటుంది. ఎడమ భుజం మీద నుండి క్రింది వైపు వెండి యజ్ఞోపవీతం, 108 తులసీదళాల వెండిహార ముంటుంది. రెండు భుజాల మీద నాగాభరణాలుంటాయి. శ్రీ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడు. పద కవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడు అయిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారు శ్రీ సౌమ్యనాథస్వామి వారిని పలు మారులు దర్శించి అనేక కీర్తనలు రచించారు. శ్రీ సౌమ్యనాథస్వామి వారు ఏ దీపం లేకపోయినా ఉదయం నుండీ సాయంత్రం వరకు దేదీప్యమానంగా దర్శనమిస్తారు. అదే ఇక్కడి ప్రత్యేకత. అంతేగాకుండా రథసప్తమి రోజు శ్రీ సౌమ్యనాథస్వామి వారి సర్వ సైన్యాధిపతియైన విష్వక్సేనుల వారిపైన, ఏప్రిల్ మాసం చివరలో శ్రీ సౌమ్యనాథస్వామి వారి పాదములపై సూర్య కిరణాలు పడతాయి. ప్రతి సంవత్సరం జూన్, జులై నెలలో పది రోజులు వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఆలయ కేంద్ర పురావస్తు శాఖ వారి ఆధీనంలో ఉంది. ప్రతిరోజు వేలాదిమంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నారు. మత్స్యము నందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామి వారి దేవస్థానంలోనికి ప్రవేశించగానే పై కప్పు భాగాన క్రింది వైపు కనిపించే అందమైన శిల్పం. ఈ మత్స్యముపై ఆ సమయంలో కథనం ఇలా ఉంది. భవిష్యత్తులో జలప్రళయం వస్తుందనీ ఆ సమయంలో వచ్చే వరదల వల్ల నీరు ఈ మత్స్యాన్ని తాకగానే మత్స్యానికి ప్రాణం వచ్చి ఆ వరద నీటిలో వెళ్లిపోయిందని ప్రజలలో బలమైన అభిప్రాయం కలదు. మత్స్యానికి ప్రక్కన అందమైన పద్మాన్ని, మధ్యలో రాతిపువ్వును అతి సుందరంగా మలిచారు.

**రాయచోటి వీరభద్ర ఆలయం..** కడపకు 50కి.మీ. దూరాన రాయచోటి పట్టణం మధ్యన వెలసిన వీరభద్రుని ఆలయమిది. క్రీ.శ. 11వ శతాబ్దంలో రాజరాజచోలుడు నిర్మించినట్లు చెపుతారు. రాజులు అనేకులు నివసించి, సంచరించిన ఈప్రదేశం రాచవీడు ప్రస్తుతం రాయచోటిగా రూపాంతరం చెందింది. ఇక్కడ వీరభద్రుని రాచరాయుడంటారు. ఆలయం బహు సుందరంగా ఉంది. ఉయ్యాల మంటపం, నాట్యమంటపం, కళ్యాణమండపం, చండీశ్వర, బసవేశ్వర మంటపాలు, రుద్రపాదం, భద్రకాళి సుందరం ఈ ప్రాంగణంలో ఉన్నాయి.కర్ణాటక నుంచి శైవభక్తులు విరివిగా వస్తుంటారు. వీర శైవభక్తులే ఆ ఆలయ పోషకులు. భక్తుల విడిది కోసం గదులు ఉన్నాయి. ఈ ఆలయంలో వివాహాలు ఎక్కువగా జరుగుతూ ఉంటాయి. ఆలయం ముందు 54 అడుగుల ఎత్తయిన ఒకేరాతి ధ్వజ స్తంభం అబ్బురంగా నిలబెట్టి ఉన్నారు.గండి వీరాంజనేయస్వామి ఆలయం.. కడప నుంచి 55కి.మీ. దూరంలో చక్రాయపేట మండలం సరిహద్దులో వేంపల్లెకు 8 కి.మీ. దూరాన పాపఘ్ని నది ఒడ్డున శేషాచలం కొండలకు ఏర్పడిన గండివద్ద కొండ ఆనుకొని వెలసిన ఆంజనేయస్వామి ఆలయమున్న పుణ్యక్షేత్రమిది. ఇతిహాసం ప్రకారం శ్రీరాముడు లంక నుంచి అయోధ్యకు ఈ మార్గంలో వెళ్తుండగా వాయుదేవుడు గండికి రెండు వైపు నున్న . కొండలను కలుపుతూ బంగారు రేకుల తోరణాన్ని ఏర్పాటు చేసి రామునికి స్వాగతం పలికాడట. అప్పుడు రాముడు అక్కడ ఒక పూట నిలిచి తన బాణంతో తూర్పు వైపు కొండబండపైన వీర మనుమానుని చిత్రాన్ని తొలిచాడట. తర్వాతికాలంలో భక్తులు అక్కడ ఆంజనేయ, విగ్రహం, ప్రతిష్టించి ఆలయం నిర్మించుఉని పూజలు సేవలు జరిపిస్తున్నారు. ఈ క్షేత్రంలో భక్తి, శ్రద్ధలతో, నిష్టతో 40దినాల పాటు సేవ చేస్తే సంతానం లేనివారికి సంతానం కలుగుతుంది. న్యాయమైన కోరికలయితే అవి నేరవేరుతాయని ప్రజల నమ్మకం సేవ చేసే భక్తుల కోసం గదులు నిర్మించినారు. ఈ క్షేత్రం ఎంతో మహిమ కలదిగా ప్రసిద్ధి. వాయుదేవుడు కట్టిన బంగారు తోరణం ఇప్పటికీ అదృశ్యంగా ఉందనీ, ఇది ఎవరికి కనబడితే వాళ్లు ఆరు నెలలోగా దైవసాయుజ్యం చెందుతారని జన విశ్వాసం. కడప దత్త మండలాల మొదటి కలెక్టరూ, తదుపరి మదరాసు రాష్ట్ర గవర్నరూ అయిన సర్ థామస్ మన్రోకు ఆ తోరణం కనపడి ప్రక్కనున్న వారితో చెప్పగా మిగతా వాళ్లకు అది


దేవుని కడప(శ్రీ లక్ష్మి వెంకటేశ్వరాలయం)


వేంపల్లె గండ్డి అంజనేయ స్వామి దేవాలయం.

కనపడలేదు. తర్వాత ఆరు నెలలకు గుత్తి వద్ద మన్రో కలరాసోకి మరణించాడు. ఈ విషయం కడప జిల్లా గజెట్లో స్పష్టంగా వ్రాయబడి ఉంది.

**దేవుని కడప లక్ష్మి వేంకటేశ్వర ఆలయం..** ఆ కడప అంటే ముఖద్వారం. ఇక్కడ ఒక పురాతన వేంకటేశ్వర దేవాలయం ఉంది. ఈ స్థలం తిరుమల క్షేత్రానికి గడపగా ప్రసిద్ధి. అందుకే ఇక్కడ వెలసిన ఊరు 'కడప'గా పిలువబడుతూ ఉంది. ప్రస్తుత కడప అభివృద్ధి చెందగా వేంకటేశ్వర ఆలయమున్న ప్రాంతం దేవుని కడపగా పిలువబడుతూ ఉంది. ఈ క్షేత్రము ఏడు కొండల వేంకటేశ్వరుని తిరుమలకు 140కి.మీ. దూరాన ఉంది. దక్షిణాది ప్రాంతాల వారు తిరుమలకు వెళ్లేందుకు కడప మీదుగానే వెళ్లాలి. కనుక ఈ క్షేత్రం తిరుమలకు దక్షిణపు ప్రధాన ద్వారమయింది. అందుకే ఇది కడప పేరుతో సార్థకత పొందింది. కడప షహరు కైఫీయత్తు ప్రకారం జనమేజయ మహారాజు ఈ ప్రాంతంలో పర్యటిస్తూ ఇక్కడ వేంకటేశ్వరుని శిలావిగ్రహాన్ని కనుగొని ఇప్పుడున్న స్థానంలో నిలిపి ఆలయం నిర్మించినట్లు, కొంచెం ఎడంగా ఉత్తర దిశలో ఒక శివాలయం నిర్మించినట్లు చెప్పబడింది. తర్వాత 15, 16 శతాబ్దాలలో విజయనగర రాజులు, వారి సామంతులు నంద్యాల రాజులు, మట్లి రాజులు ఆలయాన్ని మరికొన్ని నిర్మాణాలతో విస్తృతపరిచారు. అందుకు నిదర్శనంగా ఆలయ ప్రాంగణంలో శిలాశాసనాలు ఉన్నాయి. గర్భగుడిలో వేంకటేశ్వరుని మూలవిరాట్టు శిలా విగ్రహం వెనుక ఆంజనేయ విగ్రహం గోడకు ఉన్నది. కనుక ఇది ఆంజనేయ క్షేత్రం. గర్భగుడిలో ముందువైపు అంతరాలయం, దీనికి ముందు కల్యాణమంటపం ఉన్నాయి. కల్యాణ మంటపానికి ముందర విష్వక్సేనుని విగ్రహంతో చిన్నగుడి ఉంది. ఈ గర్భగుడికి వెలుపల లక్ష్మీదేవి అమ్మవారి ఆలయముంది. ఉత్తరంవైపు అండాలమ్మ గుడి ఉంది. పాకశాల, ఉత్సవ విగ్రహాల మందిరం ఉన్నాయి. ఆలయ ప్రాంగణానికి వెనుక తులామంటపము ఉంది. ముందువైపు ఎత్తయిన గాలిగోపురం దక్షిణ భారత శిల్ప కళారీతితో సుందరంగా కనువింతు చేస్తూ ఉంటుంది. నాగశిలలు, అళ్వార్ల మందిరం, శమీవృక్షం ఉన్నాయి. తిరుమల యాత్రికులు ఈ వేంకటేశ్వరుని దర్శించి, పూజించి ఈ గడపదాటి వెళ్లడం ఆనవాయితి. ఆలయం పైకప్పు రాతిమీద బల్లి బొమ్మలు రెండు మలచబడి ఉన్నాయి. ఆలయం ముందు గణేశుడు నిలువు నామాలతో దర్శనమివ్వడం ఒక విశేషం. ఆలయ ముఖద్వారం పడమటివైపునకు ఉంది. ఆలయానికి సమీపంలో పుష్కరిణి ఉంది. దీనికి ప్రక్కగా సోమేశ్వర ఆలయం ఉంది. మాఘశుద్ధ పాడ్యమి నుంచి పది దినాలు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. సప్తమినాడు వైభవంగా రథోత్సవం జరుగుతుంది. సంవత్సరంలో ఒక రోజు ఈ స్వామిని మహమ్మదీయులు కూడా సేవిస్తారు. ఈ ఆలయంలో వివాహాలు విరివిగా జరుగుతాయి. ఈ దేవుని కడప ఆలయం ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం వారి అధీనంలో ఉంది. తిరుమలలో చేయబడే స్వామి కైంకర్యాలన్నీ ఇక్కడ కూడా జరిపించబడుతూ ఉన్నాయి.

**పుష్పగిరి..** పుష్పగిరి అతి ప్రాచీనమైన హరిహర క్షేత్రము. కడప నగరానికి వాయువ్యంగా 16 కి.మీ. దూరంలో పెన్నానది తీరాన పుష్పగిరి కొండ ఉన్నది. ఈ క్షేత్రం అనేక ఆలయాలకు ప్రసిద్ధి. పుష్పగిరి మహిమతో కూడిన పురాణ గాథ ప్రచారంలో ఉన్నది. పూర్వం వైనతేయుడైన గరుత్మంతుడు తన తల్లి దాస్యవిముక్తి కోసం అమృత భాండం తెస్తూ ఉన్నప్పుడు ఇక్కడ గిరి ఉన్నచోట పంచనది సరస్సు ఉండగా అందులో ఒక అమృత బిందువు పాత్రనుంచి ఒలికి ఆ సరస్సులో పడిందట. ఇక్కడ పెన్న, పాపఘ్ని, కుముద్వతి, వల్కల, మాండవి నదుల సంగమం వల్ల ఆ సరస్సు ఏర్పడిందట. అమృత బిందువు ఇందు ఒకలగా ఆ సరస్సు నీరు అమృతతుల్యమై అందులో స్నాం చేసే రోగులు ఆరోగ్యవంతులుగా, వృద్ధులు యవ్వనులుగా


కడప మరియాపురం చర్చ్.

అయ్యేవారట. అది తెలిసి బ్రహ్మ సరస్సును మూసివేయమని గరుత్మంతుని కోరగా గరుత్మంతుడు ఒక పర్వతాన్ని ఆ సరస్స మీద వేయగా అది సరస్సలో కదలకుండా ఉండేందుకు విష్ణువు, శివుడు ఆ గిరిమీద వెలసినారట. ఆ గిరి సరస్సమీద పుష్పంవలె తేలి ఉన్నందున దానికి పుష్పగిరి అని నామకరణం చేయబడింది. పుష్పగిరి అడుగున కొండవార ఉన్న పెన్నానదికి ఉత్తర దక్షిణంగా లోతైన నీటి మడుగు ఉన్నది. దీని ఊబిలో ఎవరైనా అడుగుపెడితే ఊబిలో దిగబడి గల్లంతయి పోవడం ఖాయం. అందుకని అక్కడ హెచ్చరిక బోర్డు ఉంచారు. దక్షిణ కాశీగా పిలువబడే పుష్పగిరి నదిలో పిండ ప్రదానాలు చేసే ఆచారముంది. అనేక ఆలయాలు అక్కడ నిర్మించబడినాయి. పుష్పగిరి మీద చెన్నకేశవాలయం, ఉత్తరంగా పుష్పాచలేశ్వర ఆలయం, ఇంకా సంతాన మల్లేశ్వర, సాక్షి మల్లికార్జున, యోగాంజనేయ ఆలయాలున్నాయి. ఈ ఆలయాలు కాలానికి అందనంత ప్రాచీనమైనవి. అయితే ఆలయాల గోడలమీద స్తంభాలమీద చోళుల కాలంలో అనేక అపురూప శిలా రూపాలను చెక్కించినారు. పుష్పగిరి గ్రామంలో కాశీ విశ్వనాథ, భీమేశ్వర త్రికూటేశ్వర, దుంఠి వినాయక, కామాక్షి ఆలయాలు ఉన్నాయి. వీటికి తోడు కరికాలచోళ మహారాజు నిర్మించిన వైద్యనాథేశ్వర ఆలయం ఉన్నది. ఆలయాల లోని శిలారూపాలు, విగ్రహాలు కనులకు విందు చేకూర్చుతాయి. ఇచ్చట త్రైలోక్య మల్లరాజు శివకేశవ ఆలయాలు నిర్మించాడు. తర్వాత కాకతీయ, విజయనగర రాజులు ఆలయాల్ని అభివృద్ధిపరచారు. పుష్పగిరిలో విజయనగర విద్యారణ్య స్వామి పుష్పగిరి ఆర్షధర్మ పీఠాన్ని స్థాపించారు. ఈ పీఠం ఆధ్వర్యంలో



చంద్రమౌళీశ్వర ఆలయం స్ఫటిక లింగముగా అలరారుతూ ఉంది. ప్రక్కన పార్వతీదేవి ఆలయం ఉంది. ఈ ఆలయంలో శ్రీచక్రం ప్రతిష్టించబడింది. పుష్పగిరి శంకరమఠ పీఠాధిపతిని శంకరానందగా లేక శ్రీ విద్యానృసింహ భారతీ స్వామ ఇగా వ్యవహరిస్తూ ఉంటారు. ఈ పీఠం దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైనట్టిది. ఈ మఠంలో వివిధ ఆకారాల్లో అనేక సాలగ్రామ శిలలు వైదిక ఆచారాలతో పూజింపబడుతూ ఉన్నాయి. చంద్రమౌళీశ్వర ఆలయ గోపురం ముందు రెండు శిలా శాసనాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం చైత్ర బహుళ త్రయోదశి నుంచి వైశాఖ శుద్ధ సప్తమి వరకు పుష్పగిరి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. అందు అక్ష తదియ అయిన వైశాఖ శుద్ధ తదియ ప్రధాన ఉత్సవ దినం. ఈ దినమున గొప్ప తిరుణాల జరుగుతుంది. ఈ క్షేత్రాన్ని శైవులు మధ్య కైలాసంగాను, వైష్ణవులు మధ్య అహోబిలమని పవిత్రంగా చూచుకుంటారు. బ్రహ్మాండ పురాణంలో పుష్పగిరి, శ్రీశైలం, ఉజ్జయినీ క్షేత్రాలతో సమానంగా గొప్ప దివ్యక్షేత్రంగా వర్ణింపబడింది. కనుక పుష్పగిరి క్షేత్రం వ్యాస మహర్షి కాలానికే ప్రసిద్ధంగా ఉండేదని భావించవచ్చును.

**గండికోట..** చరిత్రలో సుప్రసిద్ధమైన ఈ కోట కడప నుంచి 77కి.మీ. మరియు జమ్మలమడుగు నుంచి 15కి. మీ. దూరాన 1670 అడుగుల ఎత్తయిన కొండమీద పటిష్టంగా నిర్మించబడింది. ఈ కోటను చాళుక్యుల సామంతుడైన కాకరాజు క్రీ.వ. 1123లో నిర్మించినట్లు గ్రామ కైఫీయత్తు తెలియజేస్తున్నది. తరువాత క్రీ.శ. 1336 నుంచి విజయనగర రాజులు అభివృద్ధి గావించారు. ఈ కోటకు మూడు ప్రాకారాలున్నాయి. వెలి ప్రకారం ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉంది. కోట యొక్క ప్రధాన గోడలు మూడు వైపులా ఎర్రటి నున్నని శాణపు రాళ్లతో కొండరాతి మీద పునాదులు లేకుండా నిర్మింకారు. ఈ కోట గోడలు 10 నుంచి 13 మీటర్ల ఎత్తు ఉన్నాయి. లోపలి కోటగోడ మీద చతురస్త్రాకారంలోను, దీర్ఘచతురస్రాకారంలోను 40 బురుజులు ఉన్నాయి. ప్రాకార గోడలు 5 మీటర్ల వెడల్పుతో సైనికుల సంచారానికి అనువుగా బాట ఉంది. బయటి ప్రాకారం మీద భద్రతకై 101 బురుజులుండేవి. గండికోట వెనుకవైపు కొండకు గండి ఏర్పడి ఆ గండిగుండా పెన్నానది ప్రవహిస్తూ ఈ కోటకు సహజమైన సుందరమైన కందకంవలే ఉంటున్నది. గండికోట శత్రు దుర్భేద్యంగా అమరి ఉంది. కోట ప్రధాన ద్వారం 40 అడుగుల ఎత్తు ఉంది. ఎత్తయిన కొయ్య తలుపులు ఇనుప రేకుతో, గుబ్బలతో తాపడం చేయబడినాయి. చోపలికి వెళ్లే దారి వంపులు తిరిగి ఉంది. దక్షిణ


పెద్ద దర్గా (అమిన్ ఫీరా దుర్గా)

భారతదేశంలో గండికోట అతి పురాతనమైందని వైశాల్యంలో, ప్రసిద్ధిలో హంపి విజయనగరం తర్వాత ఘనంగా చెప్పుకోదగ్గదని దీన్ని మరో హంపి అని ఫ్రెంచి యాత్రికుడు టావెర్నియర్ 1652లో పర్యటిస్తూ ప్రశంసించాడు. గండకోటలో 12 ఆలయాలు ఉండేవని గ్రామ కైఫీయతు తెలుపుతుంది. కాని ప్రస్తుతం మాధవరాయ, రఘు-ంనాథ ఆలయాలు మాత్రమే జీర్ణదశలో ఆలయాలు మాత్రమే జీర్ణదశలో గత వైభవానికి గుర్తుగా ఉన్నాయి,. రఘునాథ ఆలయం కోటలోని ఎత్తయిన గుట్టపై రాతిగోడలతో నిర్మించబడింది. చుట్టూ ప్రాకారముంది. మూలవిరాట్ విగ్రహంలేక పానపట్టం అర్థ మంటపంలో ఉంది. పానవట్టం ముందుభాగాన హనుమంతుని ప్రతిమ ఉంది. ఈ మంటపం 16 స్తంభాలు నాలుగు వరుసల్లో ఉన్నాయి. వీటిపైన శిల్ప ప్రతిమలు లేకుండా సాధారణంగా

**కడపపట్టణ తొలి చర్చ్..** ప్రస్తుత కడప నగరంలో ఇటీవలి వరకు వుండిన (2006) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (ధర్మాసుపత్రి) ప్రహరీగోడ ప్రక్కన, క్రిస్టియన్ లైన్ వీధిలో, నాలుగు రోడ్ల కూడలిలో తూర్పు దిక్కు వున్న చర్చినే - కడప పట్టణ తొలి చర్చి. లిండన్ మిషినరీ సొసైటీ తరుపున 1810లో రెవరెండ్ జాన్హాండ్స్ (=వజ. జీశీష్ణఅ ఎశీఅంం) క్రైస్తవ మత ప్రచారానికి ఇండియాకొచ్చాడు. తొలుత ఈయన శ్రీరంగపట్నానికి వెళ్లారు. అక్కడ వాతావరణ పరిస్థితి ఆయన ఆరోగ్యంపై ప్రభావం చూపడంతో- ఆయన తన కార్యస్థానాన్ని బెళ్లారికి పోయాడు. బళ్లారి కేంద్రంగా రెవరెండ్ జాన్ హాండ్స్ తన సూక్తుల ప్రచారం కోసం కడప జిల్లాలో తరచు పర్యటించే వాడు. అనతికాలంలోనే ఆయన కన్నడ, తెలుగు భాషలు నేర్వడమేకాక, ఆ భాషల్లో మంచి ప్రవేశం సాధించాడు. ఆంగ్లంలోని బైబిల్ని కన్నడ, తెలుగు భాషల్లో అనువదించి ప్రచారం కోసం వుపయోగించాడు. ఆ కాలంలో కడప సైనిక స్థావరంగా వుండటంతో కడప కేంద్రంగా ఒక మిషినరీని ఏర్పాటు చేస్తే- అందరికి సౌకర్యంగా వుంటుందని ప్రతిపాదించాడు. ఆ ప్రతిపాదన లండన్ మిషినరీ సొసైటీ ఆమోదించింది. ఫలితంగా చిత్తూరులో ప్రభుత్వ ఉద్యోగంలో వుండిన విలియమ్ హేవెల్ క్రైస్తవ మత ప్రచారంలో బాగా ఆసక్తి కనబరుస్తూ వున్న దృష్ట్యా ఆయన్ను కడప మిషినరీగా నియుక్తుడయ్యాడు. ఈయన అటు సంస్కృతంలోను ఇటు తెలుగులోను చక్కటి అధికారికత పొందాడు. మంచి వక్త కూడా కావడంతో క్రైస్తవ పరివ్యాప్తి చక్కగా చేయగలిగాడు. విలియమ్ హొవెల్ హయాంలోనే స్థానిక క్రైస్తవుల ప్రార్థనల కోసం ఒక బంగళాను కూడా కట్టించాడు (మొన్నటి వరకు (క్రీ.శ. 2004) మునిసిపల్ ఆఫీసుగా వుండిన భవనాలు). ఈయనే మరింత ఉత్సాహంతో కడప స్థానికుల నుంచి ఇతర ప్రాంతాల నుంచి విరాళాలు సేకరించి - క్రీ.శ. 1824 సంవత్సరం కడప చర్చినీ దాదాపు రెండెకరాల విస్తీర్ణంలో (1.76 ఎకరాలు) కట్టించాడు. ఇదే కడప పట్టణంలో ఏర్పడిన తొలి కాంగ్రిగేషనల్ టౌన్ చర్చ్. కాలక్రమంలో కడప టౌన్ చర్చి - క్రైస్తవ సంస్థల ఆధిపత్య రగడల్లో ఎదురునిలిచి తన స్వయం ప్రతిపత్తిని చాటుకుంది.ఇప్పుడు ఇది స్వయం ప్రతి పత్తిగల చర్చీ. ఈ చర్చికి బయటి నించి ఎలాటి నిధులు రావు. చర్చికి ఒక కమిటీ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహారాలు నిర్వహిస్తోంది. ఇటీవల కాలంలోనే ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా చర్చిని పునరుద్ధరించారు. ప్రస్తుతం వై.ఎస్. జాన్ మాజీ జిల్లా పాదాపు అధికారి చర్చ్ కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు. రెండేళ్లకు ఒక పర్యాయం ఎన్నికలు నిర్వహిస్తూ కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్నారు.

**అమీన్ పీర్ దర్గా (పెద్దదర్గా)..** అమీన్ పీర్ దర్గా కడపలోని నకాష్ కాలనీలో ఉన్నది. దీనినే పెద్దదర్గా అని పిలుస్తారు. గురు, శుక్రవారాల్లో యాత్రికులు తమయొక్కజి మతజి విశ్వాసాలను పక్కనపెట్టి అన్ని మతస్థులవారు 300 సంవత్సరముల క్రితంజీవసమాధి అయిన "పీరుల్లా హుస్సేనీ" మరియు "ఆరీఫుల్లా హుస్సేనీ -2" వారిని దర్శించుకొనుటకు వస్తుంటారు. దేశంలో పవిత్రమైన దివ్యమైన దర్గాగా పేరు ఘడించింది. ఆరీఫుల్లా ముస్సేనీ కర్నాటకలోని బీదర్ లో 16వ దశాబ్దంలో జన్మించారు. ఇతను మహమ్మద్ ప్రవక్త బోధనలను అనుసరించి భారతదేశంలోని అన్ని దర్గాలను, మశీదులను దర్శిస్తూ కడపకు చేరుకొని ప్రేమ, శాంతి, అందరూ కలసి ఉండాలని బోధనలు చేశారు. ఈ ప్రవక్త 1716లో కడపలోనే జీవసమాధి అయ్యారు. ఈ యొక్క ప్రముఖ దర్గాను మాజీ ప్రధానులైన శ్రీమతి ఇందిరాగాంధీ, పి.వి. నరసింహరావు, ముఖ్యమంత్రులైన వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడు, సినీనటులు ఎ.ఆర్. రహిమాన్, ఐశ్వర్యయ్య మొదలగు ఎందరో ప్రముఖులు దర్శించారు. ఆరిఫుల్లా హుసేనీ 11వ పీఠాధిపతి : ఆరిషుల్లా హుసేనీ 1993 సంవత్సరంలో 11 సంవత్సరాల వయస్సులో 11వ పీఠాధిపతిగా అతి చిన్న వయస్సులో నియమితులయ్యారు. ఉత్సవాల సందర్భంగా మూడు పూటలా భోజన వసతి సమకూరుస్తున్నారు. దర్గాలోని స్వామిపూజలు దర్గాలోని స్వామి పూజల అనంతరం పీఠాధిపతుల ఆశీస్సుల కోసం భక్తులు వేచివుంటారు. పీఠాధిపతి సూచనల మేరకు అక్కడున్న తీర్థం సేవిస్తే సర్వరోగాలు దూరం అవుతాయని భక్తుల విశ్వాసం. సామాజిక సేవలో : దర్గా ఆదర్శంగా ముస్లిం పేద బాలలకు ఉచితంగా సాధారణ సాంకేతిక విద్యాదానం చేస్తున్నారు. యువతులు, మహిళలకు కుట్టుశిక్షణ తదితర ఉపాధి మార్గాలు చూపిస్తున్నారు.

## శ్రీరామిరెడ్డి మరణం బాధాకరం : శాసనసభ్యులు యార్లగడ్డ



**గన్నవరం,నవంబర్ 12 (వార్తాప్రభ) :** నమ్మిన వారి కోసం కడవరకు పోరాడే మనస్తత్వం ఉన్న శ్రీరామరెడ్డి మృతి తనను తీవ్రంగా బాధించిందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఉయ్యూరు శ్రీరామ్ రెడ్డి(94) మంగళవారం రాత్రి మృతిచెందగా, బుధవారం ఉదయం వీరపనేనిగూడెం గ్రామానికి చేరు కుని శ్రీరామ్ రెడ్డి మృదేహాన్ని సందర్శించిన యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ రెడ్డితో తన గల అనుబంధాన్ని యార్లగడ్డ గుర్తు చేసుకున్నారు. శ్రీరామ్ రెడ్డి 2017 నుంచి తన వెంటే నడుస్తున్నారని యార్లగడ్డ తెలిపారు. పాలకేంద్ర అధ్యక్షుడుగా పనిచేస్తున్న శ్రీరామ్ రెడ్డి పదవి పోయినా బాధపడకుండా తనను ఎమ్మెల్యేగా చూడాలన్న ఏకైక లక్ష్యంతో తనతోపాటు పార్టీ మారారని యార్లగడ్డ పేర్కొన్నారు. గత 60 ఏళ్లుగా రాజకీయాల్లో చురుగ్గా ఉన్న ఆయన 92 ఏళ్ళ వయసులో తన కోసం పార్టీ మారి గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడి పని చేసిన శ్రీరామ్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన యార్లగడ్డ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నాదిండ్ల మోహన్, వెంకటకృష్ణ, టీడీపీ నాయకులు కాగితాల నాగరాజు, బసంత్, షేక్ అమీర్, పుల్లారెడ్డి, నరేంద్రారెడ్డి పాల్గొన్నారు.

## పరామర్శించిన వైసీపీ నేతలు



**విస్సన్నపేట,నవంబర్ 12 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామపంచాయతీ టెంపరరీ ఉద్యోగి అకాల మరణంతో ఆయన పార్థివ దేహాన్ని వైసీపీ పెద్దలు సందర్శించి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వర రావు దంపతులు పలువురు వైసీపీ నేతలు పరామర్శించారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం



**కాకినాడ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ సెంటర్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ, ధర్నా నిర్వహించి ఆర్డిఓ మల్లిబాబుకి వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకర పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్) విధానంలో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ రంగానికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించడం పేద,మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే అంటూ పేర్కొన్నారు. కాలేజీల నిర్మాణం కోసం ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటైన ఈ విద్యా సంస్థలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని, అందులో పేద విద్యార్థులకు నష్టమని నేతలు అభిప్రాయపడ్డారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు.మెడికల్ కాలేజీలను ప్రజలకు అందుబాటులో ఉంచే చర్యలకు ప్రజల మద్దతు కూడా ఈ కార్యకమంలో స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి (కుమార్), మాజీ కార్పొరేటర్లు కంపర బాబి,రోకళ్ళ సత్య, సంఘాని నందం, అజ్జు, బాల సూరిబాబు, బొదిరెడ్డి పరశురాం, మాజీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, బాలత్రిపుర సుందర గుడి మాజీ చైర్మన్ పెద్ది రత్నాజి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా.....పారిశ్రామిక ప్రగతి...?

## మసకబారుతున్న కొండపల్లి పారిశ్రామిక వాడ ప్రగతి

● 400 నుంచి 150 కి పడిపోయిన పరిశ్రమలు ● నష్టాల బారిన పడుతున్న యాజమాన్యాలు ● నిర్వహణ భారంతో ఒక్కొక్కటిగా మూతపడుతున్న కంపెనీలు ● రీ షెడ్యూల్ లేవు.పెరిగిన విద్యుత్ చార్జీలు కూడా కారణమే ● రోడ్డున పడుతున్న వందలాది కార్మిక కుటుంబాలు ● మూతపడిన కంపెనీలను రీ షెడ్యూల్ చేసి రుణాలు ఇవ్వాలంటున్న యాజమాన్యాలు ● పరిశ్రమలకు రాయితీలు,మౌలిక వసతులు కల్పించని ప్రభుత్వాలు ● మూతపడిన అగ్నిమాపక కార్యాలయం(ఫైర్ స్టేషన్) ● పట్టించుకోని పరిశ్రమలశాఖ ఉన్నతాధికారులు, పాలకులు












ఆ ప్రాంతంలో ఒకప్పుడు దాదాపు 400 పరిశ్రమలు ఉండేవి.ఏడాది పొడవునా పారిశ్రామిక ఉత్పత్తులు జరిగేవి. ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేల కుటుంబాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవి. కార్మికులతో కళకళలాడే ఆ ప్రాంతం ఇప్పుడు దయనీయంగా మారింది.పట్టుమని 150 పరిశ్రమలు కూడాలేవు. ఒకపక్క నిర్వహణ భారం పెరిగి అప్పులపాలై సర్వం కోల్పోయిన వాళ్లు ఉన్నారు.మరోపక్క రీ షెడ్యూల్ లేక, లోన్ ఇచ్చేవారు లేక పెరిగిన విద్యుత్ చార్జీలు చెల్లించలేక, ఇంకొకపక్క ప్రభుత్వ ప్రోత్సాహం కరువై యాజమాన్యాలు పరిశ్రమలను మూసేస్తున్నాయి.దీంతో ఉపాధి దూరమై కార్మికులతో పాటు వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి.ఇదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని కొండపల్లి పట్టణ శివారు APIIC IALA పారిశ్రామిక వాడ (ఐ డి ఎ )పరిస్థితి.ఈ పారిశ్రామిక వాడలో 20 ఏళ్ల క్రితం వేసిన రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. మౌలిక సదుపాయాలు లేవు. దీంతో కొండపల్లి పారిశ్రామికవాడ ప్రగతి రోజురోజుకు మసకబారుతోంది. అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని యాజమాన్యాలు, కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.కంపెనీల నుంచి సి ఎస్ ఆర్ నిధులు తీసుకుంటున్న ప్రభుత్వం పారిశ్రామిక వాడ కనీస మౌలి సదుపాయాలు కల్పించకపోతే ఎలా అని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.
వివరాలలో కి వెళితే........

**జి.కొండూరు,నవంబర్ 12 (వార్తాప్రభ) :** జిల్లాలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో మూడు దశాబ్దాల కిందట అప్పటి ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని కొండపల్లి పట్టణ శివారులో పారిశ్రామిక వాడ (APIIC) ను ఏర్పాటు చేసింది. దాదాపు 438 ఎకరాల విస్తీర్ణంలో 480 ప్లాట్స్ తో పారిశ్రామిక వాడను ప్రకటించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించింది.దీంతో 300 ఇండస్ట్రీస్ వచ్చాయి.వీటిలో పవర్ ఆస్బెస్టర్ రేకులు తయారీ, ఫుడ్, కెమికల్, గ్యాస్,అట్టల తయారీ, ఐరన్, సింథటిక్,ప్లాస్టిక్ పైపులు, ఆయిల్ రికవరీ,టైర్ ఆయిల్ రికవరీ, ప్లాస్టిక్ రీసైక్లింగ్, చెప్పుల తయారీ,బెడ్ షీట్స్ తయారీ, స్టీలు, గృహోపకరణాల తయారీ,ఇతర వస్తువులు తయారీ వంటి పరిశ్రమలను ఏర్పాటు చేశారు. పేరుకే ఇబ్రహీంపట్నం మండలం కానీ విజయవాడ కు కూతవేటు దూరంలో ఉండడం తో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన దాదాపు 10 వేల మంది కార్మికులు ఉపాధి పొందేవారు. రసాయన ఉత్పత్తులకు పారిశ్రామిక వాడ పెట్టింది పేరు. కార్మికులకు మెరుగైన ఉపాధి లభించేది. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పారిశ్రామికవాడలో పరిశ్రమలకు రాయితీలు, రుణాలు వర్తింపజేసేవి. అయితే రానురాను పరిశ్రమల నిర్వహణ, విద్యుత్ చార్జీలు అమాంతం పెరిగిపోయాయి.గత ప్రభుత్వాలు పరిశ్రమలకు రాయితీపై విద్యుత్ సరఫరా చేసేవి. యూనిట్ ప్రాతిపదికన రాయితీ వర్తింజేసేవి. కానీ, వైసీపీ ప్రభుత్వం రాయితీలను ఎత్తివేసి ఏకంగా యూనిట్ కాస్ట్ ను పెంచేసింది. ప్రస్తుత యూనిట్ కు రూ.9 లు పైమాటే.అటు ముడి సరుకుల లభ్యత కూడా లేదు.ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడం లేదు. కరోనా తరువాతే చాలా పరిశ్రమలు మూతపడి నట్టు స్థానికులు చెబుతున్నారు.పారిశ్రామిక వాడను మరింతగా అభివృద్ధి చేసి కార్మికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంచుతామని ప్రభుత్వాలు హామీ ఇస్తున్నాయే తప్పా ఆ దిశగా అడుగులు వేయడంలేదు.సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. మౌలిక సదుపాయాలు లేవు.ఉన్న ఒక్క ఫైర్ స్టేషన్ మూతపడింది.దీంతో కొండపల్లి పారిశ్రామికవాడ ప్రగతి రోజురోజుకు మసకబారుతోంది.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు అడుగులు పడ్డాయి.చాలా చోట్ల భూములను సైతం గుర్తించారు.వీటికి కేటాయించిన నిధులతో ఉన్న పారిశ్రామిక వాడలోని పరిశ్రమలను గాడిలో పెడితే వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని కార్మిక సంఘాలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.కానీ సంబంధిత శాఖ ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వాల ప్రోత్సాహం లేక పరిశ్రమలు మూతపడుతున్నాయి.నిర్వహణ భారంతో ఒక్కొక్కటిగా మూతపడిన పరిశ్రమల ను తిరిగి తెరిపిస్తే చాలా మందికి ఉపాధి,ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయి.







## పేదల సొంత ఇంటి కల నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యం - శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,నవంబర్ 12 (వార్తాప్రభ) :** రాజకీయాలకతీతంగా పేదల సొంతింటి కల నెరవేర్చుడం ఎంతో సంతోషంగా ఉందని శాసనసభ్య కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం నాడు పట్టణంలోని నాలుగో వార్డు లో పేద ప్రజలకు సొంతంటి కల నెరవేర్చుట గాను ఆయన శంకు స్థాపన చేశారు రాజకీయాలకతీతంగా కక్షసాధింపులకు తావులేకుండా పేదల సొంతింటి కల నెరవేర్చడమే తమ బాధ్యత అని స్పష్టంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రాము-ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఒకేసారి 3,00,192 గృహ ప్రవేశాలు చేయిస్తున్నారు అని అన్నారు. అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బీఎల్సీ పథకంలో 28,034 ఇళ్లు పీఎంఏవై గ్రామీ-ణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లను పూర్తి చేసే ఘనత ఈ కూటమి ప్రభుత్వనీదే అని అన్నారు. పేదలకు గూడు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఎనిమిది లక్షల ఇళ్లు నిర్మించిందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే మూడు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. ఇళ్ల స్థలం ఉన్నవారు కొత్త ఇంటి కోసం ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోండి...అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అర్జా నగేష్ టీడీపీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య నాలుగవ వార్డు టిడిపి ఇన్చార్జి అబ్దుల్ అజీమ్ కూటమి నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి అధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటికరణపై నిరసన



**గుడివాడ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** పేద విద్యార్థులకు వైద్య విద్యను, నిరుపేదలకు మల్టీ స్పెషాలిటీ వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు మాజీ సియం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం వీటిని ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. బుధవారం స్థానిక ఆర్డివో కార్యాలయం వద్ద వైసిపి అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ఆర్డివో బాలసుబ్రహ్మణంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మండలి హనుమంతరావు, ఎంవి నారాయణరెడ్డిలతో కలసి గొర్ల శ్రీను మాట్లాడుతూ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో భావి తరాలు ఎంత నష్టపోతాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చేయగా,7 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తిచేసుకోగా మరో 10 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి డబ్బులు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనే ఉద్దేశంతోనే డబ్బులు లేవని ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాలను నిశితంగా గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నందివాడ ఎంపిపి పెయ్యల ఆదాం, నాయకులు పాలేటి చంటి, మట్ట జాన్‌విక్టర్, కందుల నాగరాజు, చుండూరి శేఖర్, కొంకితల ఆంజనేయప్రసాద్, పుల్లేటికుర్తి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 31వ తేది లోపు - ఎపిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షా కార్యదర్శులు



**గుడివాడ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** ఈనెల 31వ తేదీ లోపు జిల్లాలో అన్ని ఎన్‌జివోస్ యూనిట్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకూరి శ్రీనివాసరావు, ఎ.వెంకటేశ్వరలు తెలిపారు. బుధవారం స్థానిక ఎన్‌జివోస్ కార్యాలయంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్‌లో సభ్యత్వ నమోదు ప్రచార కార్యక్రమాన్ని గుడివాడ అర్బన్ మండలాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ తాలూకా యూనిట్ పరిధిలో విత్రుతంగా పర్యటించి కొత్తగా చేరిన ఉద్యోగులతో పాటుగా ఈ ఏడాది ఎన్జీవోస్ పరిధిలోకి వచ్చిన సచివాలయ ఉద్యోగులు, గజిటెడ్ ఆఫీసర్స్ కూడా ముఖాముఖిగా కలిసి అసోసియేషన్ విధివిధానాల గురించి వివరించి, వారందరికీ సభ్యత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు షేక్ ఫరీద్‌భాష, ఉపాధ్యక్షులు కె.రామ్మోహన్రావు, గుడివాడ తాలూకా అధ్యక్షులు కెపి రావు ప్రధాన కార్యదర్శి జి.రాంచంద్రప్రసాద్, కోశాధికారి పి.వి.ఆర్వి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నిమోనియా పట్ల అప్రమత్తంగా ఉండాలి-డాక్టర్ సాయి ప్రసన్న



**తోట్లవల్లూరు, నవంబర్ 12 (వార్తాప్రభ) :** నిమోనియా వ్యాధి పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సాయి ప్రసన్న తెలియజేశారు. నిమోనియా వ్యాధిపై అవగాహన ర్యాలీని మండల కేంద్రమైన తోట్లవల్లూరులో బుధవారం ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. పిల్లల్లో నిమోనియా వ్యాధిపై రానున్న మూడు నెలల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డాక్టర్ సాయి ప్రసన్న తెలియజేశారు. నిమోనియా వ్యాధిని సకాలంలో గుర్తించి వైద్యం అందిస్తే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. నిర్దిష్ట సమయానుకూలంగా చిన్నపిల్లలకు టీకాలను వేయించాలని ఆమె సూచించారు. హెల్త్ ఆఫీసర్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్లు రోహిణి, అనిల్ కుమార్, పి హెచ్ఎన్ శారద, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు మండలాల మనసులు గెలిచిన డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు



**విస్సన్నపేట,నవంబర్ 12 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం విస్సన్నపేట చాట్రాయి మండలాలతో పాటు ఏ కొండూరు రెడ్డిగూడెం మండలాలలో కొంత భాగం కొనుగోలు అమ్మకాల దారులకు రిజిస్ట్రేషన్లకు సేవలు అందించడం జరుగుతుంది. శ్రీనివాస నగర్ నుండి వచ్చే వరద ముప్పు వలన సబ్ రిజిస్టార్ కార్యాలయ ప్రాంగణమంతా జలమయం అవుతుందని మట్టి కొట్టుకుపోతుందని మానవతా దృక్పథంతో లయన్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు సమయస్ఫూర్తితో ఉదారంగా ఆరు టిప్పర్ల మేరువ మట్టిని అందించటం తో పాటు డోజర్ తో చదును చేయించడం జరిగింది. భవిష్యత్తు కాలంలో బురదమయం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నందుకు సర్వత్ర డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు కు అభినందనలు తెలియజేస్తున్నారు. శ్రీనివాస నగర్ నుండి వరద ప్రవాహం ఏ కొండూరు రోడ్డుకు వెళ్లే విధంగా గ్రామపంచాయతీ అధికారులు మళ్లించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ నిరసన

● ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వం ● ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న చంద్రబాబు ● ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుపడిన మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ




**నందిగామ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయుటకు వ్యతిరేకంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు మరియు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి వైసీపీ శ్రేణులు పట్టణ పురవీధుల్లో పాదయాత్రగా ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు.ముందుగా గాంధీ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసి.. ప్రభుత్వ వైద్య విద్యను సైతం వ్యాపారంగా మార్చాలనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణకరణ చేయాలనుకుంటుం దనీ వారు విమర్శించారు.దేశంలోనే ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల నిర్మాణాన్ని గత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించి పేద విద్యార్థులు కూడా ఉన్నతమైన వైద్య విద్యను అభ్యసించేలా వైసిపి ప్రభుత్వం పనిచేసిందనే విషయాన్ని నాయకులు ఇద్దరు ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత ఎన్నికల్లో మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నామని చెప్పి ... రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా, వైద్య విద్య అభ్యసించాలనుకున్న పేద విద్యార్థుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రాగానే ఖచ్చితంగా ప్రైవేటీకరణలో నేడు ఎవరైనా మెడికల్ కాలేజీలు తీసుకున్నా... వెంటనే ఆ నిర్ణయాన్ని రద్దుచేసి ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటుంది. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో నిర్వీర్యం అవుతుంది.. చంద్రబాబు నాయుడు కేవలం తెలుగుదేశం పార్టీ మనుషులకు సంపద సృష్టించాలనే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. దేశవ్యాప్తంగా జీఎస్టీ అభివృద్ధి నమోదు అవుతుంటే, పక్కన ఉన్న తెలంగాణలో సైతం జీఎస్టీ అభివృద్ధి 10 % శాతం పైబడి సూచిస్తుంటే.. ఏపీలో మాత్రం జీఎస్టీ అభివృద్ధి నమోదవడం లేదు.. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పాలనలో పేద ప్రజల దగ్గర డబ్బులు లేని పరిస్థితి ఏర్పడింది.ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ.. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాడుతాం. కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్టేడియం క్రీడాకారుల ప్రతిభతో రాష్ట్రస్థాయి ఖో-ఖోలో కంచు పతకం - స్టేడియం ఉపాధ్యక్షుడు యలవర్తి



**గుడివాడ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** ఈ నెల 8 నుంచ 10వ తేది వరకు విజయనగర్‌లో జరిగిన అండర్ -19వ రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటిలలో ఎన్‌టిఆర్ స్టేడియం క్రీడాకారులు కంచుపతక సాధించడం అభినందనీయమాని స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఖో-ఖో పోటిలలో కంచు పతకం సాధించిన విజేతలను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్.టి.ఆర్. స్టేడియంలో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని తృతీయ స్థానం కైవసం చేసుకుని కంచు పతకం సాధించడం జరిగిందన్నారు. ఈ పోటిలలో పాల్గోన్న డి. రాకేష్, యమ్.లక్ష్మీధర్‌లు జనవరి నెలలో మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూ-ర్ జరగనున్న జాతీయ స్థాయి భో-ఖో పోటీలకు ఎంపిక అవడం గుడివాడకే గర్వకారణమన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కార్యదర్శి, శ్రీ కిలారపు రంగప్రసాద్ ఖో-ఖో కోచ్ కత్తి చైతన్య, కృష్ణాజిల్లా ఖో-ఖో అధ్యక్షులు, మడకా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు



**గుడివాడ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వ తేది వరకు నిర్వహిస్తునట్లు గ్రంథాలయ అధికారి ఎంవిడిటి నగేష్ తెలిపారు. బుధవారం స్థానిక షా గులాబ్‌చంద్ ప్రధమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదిన ప్రముఖులతో జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు అక్షర జ్ఞానం కలిగి ఉండాలని, గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలలో యు-ువత, ప్రజానీకం పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుభాష వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది పి.రవిచంద్, తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయిలు అరెస్టు గంజాయి, బంగారం స్వాధీనం





**కాకినాడ,నవంబర్ 12 (వార్తాప్రభ) :** 213.28 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి రవాణా వాహనం,స్మార్ట్ ఫోన్ మొత్తం రూ. 16,71,400/- విలువగల సొత్తు స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు.జగ్గంపేట మండలం,రామవరం గ్రామం, రంగవల్లి నగర్ ఎదురుగా,వైజాగ్ నుండి రాజమండ్రి వైపు పోవు జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ ను స్వాధీనం చేసుకుని మహమ్మద్ షాహిద్(36), ఖోకాని గ్రామం, కటౌలి మండలం, ముజాఫర్నగర్ జిల్లా, ఉత్తరప్రదేశ్, రోహిత్ శర్మ(21), కటౌలి గ్రామం, మండలం, ముజాఫర్నగర్ జిల్లా, ఉత్తరప్రదేశ్.ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద మొత్తం 213.28 కిలోల గంజాయి 99 ప్యాకెట్లలో ప్యాక్ చేయబడినది), ధర రూ. ?10,66,400-విలువైన గంజాయి, అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ (యుపి12బిటి5652)విలువ రూ.6,00,000,ఒక స్మార్టు ఫోన్ విలువ రూ. 5,000/ (మొత్తం విలువ ?16,71,400) ముద్దాయిల వద్ద స్వాధీనం చేసుకున్నామన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వారి పర్యవేక్షణలో పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు,సీఐ వైఆర్కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై టి.రఘునాథ రావు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. మరో కేసులో తాళ్ళూరు హనీ ధాబా వద్ద ఆగి ఉన్న బస్సులో గల బాగ్ నుండి సుమారు రూ.60,00,000విలువైన 624 గ్రాముల బంగారంతో ఉన్న బాగ్ గండేపల్లి మండలం, తాళ్ళూరు హనీ ధాబా వద్ద భోజనానికి దిగిన సమయంలో చోరికి గురి అవ్వడం జరిగింది. విజయనగరంకు చెందిన ముగ్గురు పాత ముద్దాయిలు టి. నరసింహ,పి. తేజ, మహిందర్ లను అరెస్టు చేసి 624 గ్రాముల (5 జతలు బంగారు గాజులు, 44 జతల చేవిలిలు మొత్తం విలువ ?60,00,000 బంగారు ఆభరణాలను స్వాదినం చేసుకోవడం జరిగినదని తెలిపారు.కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ కెవివి. సత్యనారాయణ పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు సీఐ వైఆర్కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై రఘునాథ రావు, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు,కిర్లంపూడి ఎస్సై సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188